సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
మంగళవారం | 16 ఏప్రిల్ 2024 | పేజీలు 8




మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలులో అంధుల

# డిజిటల్ లైబ్రరీ

- రాష్ట్రంలో ఇదే తొలి గ్రంథాలయం
- డిజిటల్ లైబ్రరీ ద్వారా అంధ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు
- జిల్లా కలెక్టర్ డా జి.సృజన

**కర్నూలు, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోనే మొట్టమొదటిదిగా కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేసిన అంధుల డిజిటల్ లైబ్రరీ అంధ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఇవ్వనుందని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు.సోమవారం స్థానిక బి. క్యాంప్ క్వార్టర్స్ విజ్ఞాన్ మందిర్ సమీపంలో ఉన్న జాతీయ అంధుల సమాఖ్య స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో కలెక్టర్ ఆదేశాల మేరకు వివిధ నిధుల నుండి ముఖ్య ప్రణాళిక అధికారి పర్యవేక్షణలో అంధుల కొరకు ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీను జిల్లా కలెక్టర్ డాజి. సృజన ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా అందరికీ

మిగతా 2లో

రాష్ట్ర భవిత, భవిష్యత్తు కోసం

# ఓటు వేద్దాం



బహిరంగ సభలో మాట్లాడుతున్న హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణ

- సమరసింహా నినాదంతో జగన్ ప్రభుత్వాన్ని కూలుద్దాం
- జగన్ కాదు జలగ
- అభివృద్ధి కావాలో.. అరాచకం కావాలో తేల్చుకోండి
- కూటమికి ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని గెలిపించండి
- టిడిపి హయాంలోనే రాయలసీమ అభివృద్ధి
- అధికారంలోకి వస్తే ఆస్తులకు అప్పు చేస్తారు జాగ్రత్త
- ముస్లింల 4శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధం చేసేందుకు కృషి

**కర్నూలు మేజర్ న్యూస్ ప్రతినిధి, మేజర్ న్యూస్ స్పోర్ట్స్ :**
రాష్ట్ర భవిత భవిష్యత్తు కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఓటు వేద్దామని రాష్ట్రంలో అభివృద్ధి కావాలో అరాచకంకావాలో ప్రజలు తేల్చుకోవాలని కూటమిని గెలిపించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని టిడిపి నాయకులు హిందూపురం ఎమ్మెల్యే సినీ నటుడు నందమూరి బాలకృష్ణ అన్నారు. సోమవారం స్వర్ణాంధ్ర సాకార యాత్రలో భాగంగా కర్నూల్ నగరంలోని కొండారెడ్డి బురుజు వద్ద మాట్లాడారు. రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థి టీజీ భరత్, కర్నూలు ఎంపీ అభ్యర్థి బస్తిపాడు నాగరాజు, టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జనసేన నాయకులు హర్షద్‌లతో కలిసి సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అరాచక

మిగతా 2లో



బిటి పై వేటు..

# తిక్కారెడ్డికి చోటు

- కీలకమైన నేతలు పార్టీని వీడి వెళ్లాక బిటి నాయుడు పై చర్యలు
- అసమ్మతివాదులకు పార్టీ పదవులు
- నూతన జిల్లా అధ్యక్షునిగా ప్యాలకుర్తి తిక్కారెడ్డి
- ఆత్మహత్యాయత్నం చేసిన ప్రభాకర్‌కు ప్రధాన కార్యదర్శి పదవి
- అసమ్మతిరాగం వినిపిస్తోన్న మీనాక్షినాయుడుకు రాష్ట్ర స్థాయి పదవి
- అధికారంలోకి వచ్చాక ఉన్నత పదవులిస్తామంటూ ప్రతిపాదనలు
- నంద్యాల జిల్లాలో వైకాపాలోకి మరో నేత
- కె.ఇ ప్రభాకర్‌ను బుజ్జగించే పనిలో అధిష్టానం
- నిప్పుల కొలిమిలో తెదేపా



బిటి నాయుడు



ప్యాలకుర్తి తిక్కారెడ్డి



ఆకెపోగు ప్రభాకర్



మీనాక్షినాయుడు



కె.ఇ ప్రభాకర్

**కర్నూలు ,మేజర్‌న్యూస్ బ్యూరో :**
కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలోని కీలకమైన పలువురు నేతలు పార్టీ నుండి తప్పుకుని వైకాపా తీర్థం పుచ్చుకున్న నేపథ్యంలో తెదేపా అధిష్టానం నష్టనివారణ చర్యలకు ఉపక్రమించింది. మరికొందరు పార్టీ వీడతారంటూ వస్తున్న వార్తల నేపథ్యంలో వారిని బుజ్జగించే చర్యలు తీసుకుంటోంది. అసంతృప్త నేతలకు పార్టీ పదవులు కట్టబెట్టింది. పార్టీ అధికారంలోకి వస్తే సముచిత స్థానం ఇస్తామంటూ హామీలిస్తోంది. అసంతృప్తివాదులను బుజ్జగించడంలో విఫలమయ్యారని... ఆ సమాచారాన్ని అధిష్టానానికి అందించలేకపోయారంటూ అధ్యక్షుడు బిటి నాయుడును ఆ పదవి నుండి తప్పించింది. ఆయన అధ్యక్షుడై కేవలం ఎనిమిది నెలలు మాత్రమే అయ్యింది. జూలై 3,2023న బిటి నాయుడు జిల్లా అధ్యక్ష బాధ్యతలను సోమిశెట్టి వెంకటేశ్వర్లు నుండి స్వీకరించారు. పార్టీని నడిపించడంలో విఫలమైన అధ్యక్షుడిగా బిటి నాయుడు నిలిచారు. తాజాగా మంత్రాలయం టికెట్ ఆశించి భంగపడ్డ ప్యాలకుర్తి తిక్కారెడ్డి కూడా పార్టీ మారతారన్న వదంతులు వినిపిస్తోండగా ఆయనకు జిల్లా పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించి సంచలన నిర్ణయం తీసుకుంది. కోడుమూరు టికెట్ ఆశించి అది దక్కక ఆత్మహత్యాయత్నం చేసిన ఆకెపోగు ప్రభాకర్‌ను జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించింది. వాల్మీకి సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న బిటి నాయుడును అధ్యక్ష పదవి నుండి తప్పించడం కారణంగా వాల్మీకులు

మిగతా 2లో

బుగ్గన్నా.. ప్రభుత్వ ఐటిఐ

# పేరెందుకు మార్చారు..?



- కమిటీ తీర్మానం, ప్రజామోదం అవసరం లేదా
- స్థల దాతల పేరు కాదని సోమయాజులు పేరెందుకు
- ప్రచారంలో టిడిపి నేతలకు విద్యార్థుల ఫిర్యాదు




# తెదేపా జిల్లా అధ్యక్షునిగా తిక్కారెడ్డి



ప్యాలకుర్తి తిక్కారెడ్డి



ఆకెపోగు ప్రభాకర్

- ప్రధాన కార్యదర్శిగా ఆకెపోగు ప్రభాకర్
- సంచలన నిర్ణయం తీసుకున్న తెదేపా అధిష్టానం
- ఎన్నికల ఏడాదిలో మారిన అధ్యక్షులు
- బాధ్యతలు స్వీకరించిన నూతన అధ్యక్ష,కార్యదర్శులు
- జాగ్రత్త పడకపోతే మళ్లీ మార్పు తప్పదన్న సోమిశెట్టి
- ఆళ్లగడ్డలో అఖిలప్రియ బలహీనంగా ఉన్నారన్న కె.వి. సుబ్బారెడ్డి

**కర్నూలు ,మేజర్‌న్యూస్ బ్యూరో :** తెలుగుదేశం పార్టీ సంచలన నిర్ణయం తీసుకుంది. జిల్లా పార్టీ అధ్యక్షునిగా ఎమినిది నెలల క్రితం తాను నియమించిన బిటి నాయుడును ఆ పదవి నుండి తప్పించి మంత్రాలయం నియోజకవర్గానికి చెందిన ప్యాలకుర్తి తిక్కారెడ్డిని నియమించింది.అలాగే టికెట్ దక్కక ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ప్రాణాలతో బయటపడ్డ కోడుమూరు నియోజకవర్గానికి చెందిన ఆకెపోగుపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించింది.వారిద్దరూ

మిగతా 2లో

వైసీపీ బీసీలను తోలుబొమ్మలను చేసి

## ఆడించింది

వార్త 6లో

18 న నోటిఫికేషన్

## విడుదల

వార్త 8లో

ప్రజా సంక్షేమం

## తెదేపాతోనే సాధ్యం

వార్త 8లో

సూర్య
మంగళవారం | 16 ఏప్రిల్ 2024

# కర్నూలులో అంధుల డిజిటల్ లైబ్రరీ

(మొదటి పేజి తరువాయి)

అందుబాటులోకి తీసుకొని రావడం ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు.దృష్టి లోపం ఉన్న వారికైనా, ఫిజికల్లీ చాలెంజ్డ్ వారికైనా చదువుకునే పుస్తకాల నుండి, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాల నుండి, సాహిత్య పుస్తకాల నుండి మిగిలిన వారిలాగే జ్ఞానం పొందాలన్న ఒక మంచి సంకల్పంతో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దృష్టి లోపం ఉన్నవారికి డిజిటల్ లైబ్రరీలో ఉపయోగిస్తున్న టెక్నాలజీ ద్వారా పుస్తకాలను ఆడియో రూపంలో విని చదువుకోవచ్చుననే విషయం గురించి తెలుసుకోవడం ఇది మొదటి సారని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా మనం ఇతరుల కంటే ఎందులో కూడా తక్కువ కాదనే భావన కల్పించుట కొరకు, వారిలో ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చే విధంగా ఈ లైబ్రరీ ఏర్పాటు చేయడంజరిగిందని,ఇందులోభాగస్వామ్యం అయినందుకు చాలా సంతోషపడుతున్నానని కలెక్టర్ పేర్కొన్నారు. ఇటువంటి వాటిని ఇంకా ఎక్కువ సంఖ్యలో ఎక్కువ మందికి అందుబాటులోకి తీసుకురావడం కోసం తప్పకుండా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇంకా చాలామందికి ఈ టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నం చేస్తానని కలెక్టర్ తెలిపారు.వివిధ రకాల దివ్యాంగులకు కొత్త సాఫ్ట్వేర్‌లు, కొత్త వ్యవస్థలు ఏవైనా ఉన్నా వాటి గురించి తెలుసుకొని ఎవరికి ఎవరికైతే అవసరమో, ఎన్ని రకాల అవసరాలు ఉన్నాయో వాళ్ళందరికీ కూడా ఏం చేయగలుగుతామో తప్పకుండా చేసే విధంగా తగిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు.తొలుత అంధుల కొరకు ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీ లోని కిబో ఎక్స్ఎస్, ఎల్ఈఎక్స్ ఎయిర్ అనే పరికరాలను పరిశీలిస్తూ వాటిని ఏ విధంగా ఉపయోగించాలి, ఆడియో ఔట్పుట్ ఏ విధంగా వస్తుంది తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం డిజిటల్ లైబ్రరీకు అవసరమయ్యే 6 కంప్యూటర్లను కూడా అందజేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, సాంఘిక సంక్షేమ శాఖ జెడి రంగ లక్ష్మీదేవి, సిపిఓ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ భారతి, జాతీయ అంధుల సమాఖ్య కర్నూలు శాఖ అధ్యక్షుడు పుష్ప రాజ్, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, సభ్యులు రాఘవయ్య, విశ్వనాథ్ రెడ్డి, కిబో పరికరం శిక్షకుడు తనూజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గన్నా.. ప్రభుత్వ ఐటిఐ పేరెందుకు మార్చారు..?

**కర్నూలు, మేజర్ న్యూస్ బ్యూరో :** డోన్ పట్టణంలోదశాబ్దాలుగా సేవలందిస్తున్న ప్రభుత్వ ఐటిఐ కళాశాల పేరు హఠాత్తుగా మారిపోయింది. ఇంత వరకు ఎవరి పేరు లేకుండా ప్రభుత్వ విద్యా సంస్థగా, డోన్ ఐటీఐ కళాశాలగా ప్రజలకు తెలుసు. అయితే తాజాగా దువ్వూరి అన్నప సోమయాజులు ప్రభుత్వ ఐటిఐ కళాశాలగా మారుస్తూ ప్రభుత్వం గత నెల 13వ తేదీన జీవో నం.56 విడుదల చేసింది. దీంతో అధికారికంగా పేరు మారి పోయింది. ఈ వ్యవహారం పై డోన్ ప్రజలు భగ్గుమంటున్నారు. ఎవరికి నచ్చిన పేరు వారు మార్చుకోవడానికి ఇది ఎవరి స్వంత ఆస్తి కాదని, ప్రజల ఆస్తి అని మండిపడుతున్నారు. రాజధాని నగరం కర్నూలు నుంచి హైదరాబాదు తరలించే సమయంలో కర్నూలు ప్రాంతానికి కొన్ని విద్యా సంస్థలు, అభివృద్ధి కార్యక్రమాలను మంజూరు చేస్తూ నాటి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆ తరువాత అనేక విద్యా సంస్థలు మంజూరు కావడంతో వాటి ఏర్పాటుకు అవసరమైన భూమిని దాతల నుంచి సేకరించింది. జిల్లాకు మంజూరైన ఐటిఐ కళాశాలను తమ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని 1962 నుంచి నందికొట్కూరు, కోడుమూరు, డోన్ ప్రాంతీయులు ప్రయత్నాలు ప్రారంభించారు. ఎట్టకేలకు డోన్ మాజీ ఎమ్మెల్యే కొత్రికె వెంకట శెట్టి ప్రభుతాన్ని ఒప్పించి డోన్‌లో ఏర్పాటుకు ఆమోదం పొందారు. ఇందుకుగాను ఆయన ప్రస్తుతం జాతీయ రహదారికి అతి సమీపంలో ఉన్న సుమారు 13 ఎకరాల భూమిని సేకరించి ప్రభుత్వానికి అప్పగించారు. దాంతో అక్కడ అవసరమైన భవనాలు నిర్మించి 1964లో ప్రభుత్వ ఐటిఐ కళాశాలను ప్రారంభించారు. నాటి నుంచి ఈ విద్యా సంస్థలో జిల్లా వాసులే కాకుండా రాయలసీమ జిల్లాలు, పొరుగున తెలంగాణాలోని మహబూబ్‌నగర్‌కు చెందిన విద్యార్థులు సైతం ఇక్కడ శిక్షణ పొంది ఆ తరువాత కాలంలో సిద్ధపడ్డారు. గత ఆరు దశాబ్దాలుగా తన పని తాను చేసుకుపోతున్న ఐటిఐ ఒక్క సారిగా వార్తల్లో నిల్చింది. తాజాగా దువ్వూరి అన్నప సోమయాజులు అనే వ్యక్తి పేరు పెట్టడంతో చర్చనీయాంశంగా మారింది. ఎవరీ సోమయాజులు అంటూ ఆరా తీయడం ప్రారంభించారు. ఆయన డోన్, కర్నూలు ప్రాంతాలకు సంబంధించిన వ్యక్తి కాకపోవడంతో ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఐటిఐ కళాశాల ఏర్పాటుకు విశేష కృషి చేసి, భవన నిర్మాణానికి భూములు ఇప్పించిన దివంగత కెవి శెట్టి పేరు కాని, స్థానికంగా సేవలు అందించిన అనేక మంది ఉన్నారని వారి పేరు కాకుండా స్థానికేతరుడు, ఎలాంటి సేవా కార్యక్రమాలు చేయని, ప్రజలకు ఎలాంటి పరిచయం లేని వ్యక్తి పేరు పెట్టడాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. దీనిపై స్థానిక విద్యార్థులు, విద్యాభిమానులు టిడిపి ప్రచారంలో ప్రజల ముందుకు వెళ్తున్న కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డికి ఫిర్యాదు చేస్తున్నారు. దీనిపై ఆయన ఆరా తీసి ప్రజామోదం లేకుండా పేరు మార్పు వ్యవహారం సమర్థనీయం కాదని విమర్శించారు. పేరు మార్చే ముందు నిబంధనలు గాలికి వదిలేశారన్న విమర్శలు సైతం వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం విడుదల చేసిన జీవోలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఇచ్చిన లేఖ, శిక్షణ, ఉపాధి శాఖ సంచాలకులు ఫైలు ఆధారంగా జీవో విడుదల చేస్తున్నట్లు స్పష్టమవుతోంది. అయితే స్థానికంగా ప్రభుత్వ ఐటిఐ కళాశాల కమిటీ ప్రమేయం ఏదీ లేకుండా కళాశాల పేరు మార్పు వ్యవహారం జరిగిపోవడం, అదీ కూడా ఎన్నికల నిబంధనలు అమలులోకి వచ్చే కొద్ది రోజుల ముందు ఈ వ్యవహారం చోటు చేసుకోవడం ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. ఈ వ్యవహారంపై మంత్రి బుగ్గనపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# కేవీఆర్ డిగ్రీ కళాశాలలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:**

నగరంలోని కేవీఆర్ డిగ్రీ కళాశాలలో సోమవారం కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్లస్టర్ యూనివర్సిటీ వీసీ డీవీఆర్.సాయికుమార్, రిజిస్ట్రార్ శ్రీనివాసులు హాజరై టెస్ట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే, ఉషూ లాంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల ఆత్మరక్షణతోపాటు ఆరోగ్యం కలుగుతుంఎదన్నారు. కళాశాల విద్యార్థినిలు పూజిత, నందిని, అఖిల, హుసేన్‌బి, పి.పూజిత, లక్ష్మిదేవి, ప్రేమలత బెల్టు సాధించినట్లు మాస్టర్ టి.శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.దేవికారాణి పాల్గొన్నారు.

# బిటి పై వేటు..తిక్కారెడ్డికి చోటు

(మొదటి పేజి తరువాయి)

పార్టీకి దూరం కాకుండా చూసుకునే చర్యల్లో భాగంగా ఆయనను పార్లమెంట్ ఎన్నికల ఇంఛార్జ్‌గా నియమించింది. ఆదోని నియోజకవర్గాన్ని భాజపాకు కేటాయించడంతో అసంతృప్తిగా ఉన్న మీనాక్షినాయుడును బుజ్జగించేందుకు ఆయనకు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నియమించింది. ప్రస్తుతం అసమ్మతిరాగం వినిపిస్తోన్న సీనియర్ నేత కెఇ ప్రభాకర్‌ను బుజ్జగించే పనిలో పార్టీ అధిష్టానం ఉంది. ఒకవైపు కర్నూలు జిల్లాలో అసమ్మతి నేతలకు పార్టీ పదవులను కట్టబెట్టి సమస్య పెద్దది కాకుండా చూసుకునేందుకు అధిష్టానం రంగంలోకి దిగిన నేపథ్యంలో నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గానికి చెందిన మైనారిటీ నేత అహమ్మద్ హుసేన్ వైకాపా కండువా కప్పుకోవడం చర్చనీయాంశంగా మారింది.

ఎన్నికల ముంగిట్లో తెదేపాకు కర్నూలు జిల్లాలో కోలుకోలేని దెబ్బ తగిలింది. ఆలూరు, కోడుమూరు నియోజకవర్గాల నుండి కీలకమైన నేతలు ఇచ్చిన షాక్‌తో అధిష్టానం కదిలింది. ఆలూరు నియోజకవర్గానికి చెందిన కీలమైన నేత, ప్రజల మద్ధతు ఉన్న వైకుంఠం మల్లికార్జున, మాజీ ఎమ్మెల్సీ మసాల పద్మజ తెదేపాను వీడి వైకాపాలో చేరడం ఆ నియోజకవర్గ అభ్యర్థి విజయంపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉంది. పార్టీని వీడి వెళ్లేందుకు వారు నిర్ణయించుకున్నారన్నది బహిరంగంగా తెలిసినా తెదేపా అధిష్టానం ఎలాంటి చర్యలకు ఉపక్రమించలేదు. గెలుపోటములను ప్రభావితం చేసే నాయకులు ఎన్నికలు మరికొద్ది రోజులుండగా పార్టీని వీడి వెళుతున్నా వారిని ఆపలేకపోవడం పార్టీ వైఫల్యమేననడంలో ఎలాంటి సందేహం లేదు. అలాగే, కోడుమూరు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాశ్‌రెడ్డి పార్టీని వీడి వెళుతున్నారన్న సమాచారాన్ని తెదేపా అధిష్టానం పసిగట్టలేకపోవడం పెద్ద వైఫల్యమేనని చెప్పాలి. ఐదేళ్లుగా రాజకీయపార్టీలకు దూరంగా ఉన్నా అటు ఆలూరు, ఇటు కోడుమూరు నియోజకవర్గాలపై ప్రభావం చూపించే కోట్ల కుటుంబానికి చెందిన కోట్ల హరిచ క్రపాణిరెడ్డి మళ్లీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలన్న నిర్ణయంతో పాటు వైకాపాలో చేరాలని నిర్ణయించుకున్నా దాన్నీ గుర్తించడంలో తెదేపా అధిష్టానం విఫలమైంది. ఈ పరిస్థితులన్నింటికి బిటి నాయుడు పనితీరే కారణమని పార్టీ అధిష్టానం ఆగ్రహాన్ని వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. దీంతోనే జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించి ఏడాది కూడా కాకముందే తొలగించడానికి కారణమని తెదేపా వర్గాలు భావిస్తున్నాయి.

టికెట్ ఆశించి అది దక్కక అసంతృప్తితో రగిలిపోతున్న మాజీ మంత్రి, సీనియర్ నేత కెఇ ప్రభాకర్ కూడా వైకాపాలో చేరతారంటూ వార్తలు వచ్చాయి. అక్కడ ఆయనకు టికెట్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్న సంకేతాలూ వైకాపా నుండి వచ్చాయి. ఎన్నికలకు నెల రోజుల గడువు కూడా లేని నేపథ్యంలో ఇదే జరిగితే కర్నూలు జిల్లాలో తెదేపాకు కోలుకోలేని దెబ్బ తగిలేది. అయితే, ఆయన ను బుజ్జగించే పనిని తెదేపా అధిష్టానం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ కారణంతోపాటు వైకాపా నుండి టికెట్ పక్కా కాకపోవడంతో ఆయన దూకుడుకు కొంత బ్రేకులు పడినట్లు తెలుస్తోంది. ప్రభాకర్ పార్టీ మారితే అది కర్నూలు జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలోని ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాలతో పాటు నంద్యాల జిల్లా డోన్ నియోజక వర్గంపై కూడా కొంత ప్రభావం చూపించే అవకాశం ఉంది. అలాగే, కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలో కొంతలో కొంత ప్రభావం ఉండే అవకాశాలున్నాయి. ప్రస్తుతానికి ఆయన నిర్ణయం కొంత వాయిదా పడినట్లే కనిపిస్తోంది. కానీ ఎప్పుడేమి జరుగుతుందో చెప్పలేని పరిస్థితులు నెలకొన్నాయి.

**కొత్త అధ్యక్షుడికి ఛాలెంజ్ :** కర్నూలు జిల్లాలో కీలకమైన కొందరు నేతలు పార్టీని వీడిన నేపథ్యంలో అధిష్టానం నష్టనివారణ చర్యల్లో భాగంగా బిటి నాయుడు స్థానంలో నియమించిన తిక్కారెడ్డికి పార్టీని నడిపించడం ఛాలెంజ్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. 7 నియోజకవర్గాలు, ఒక పార్లమెంట్ స్థానంలో విజయం సాధించి అధిష్టానానికి కానుక ఇవ్వాల్సిన బాధ్యత ఆయనపై పడింది. 2019 ఎన్నికల్లో మంత్రాలయం నుండి తె దేపా టికెట్‌పై పోటీ చేసిన తిక్కారెడ్డి ఆ నియోజకవర్గంలో వైకాపా శ్రేణులతో సై అంటే సై అంటూ దాదాపు యుద్ధం చేశారు. వైకాపా నేత, తాజా సిట్టింగ్ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి స్వగ్రామంలో జరిగిన ఘర్షణల్లో తుపాకి తూటాలు కాలులోకి దూసుకెళ్లి తిక్కారెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. కోలుకునేందుకు ఆయనకు చాలా సమయమే పట్టింది. అయితే, 2024 ఎన్నికల్లో ఆయనకు మంత్రాలయం నుండి తిరిగి టికెట్ ఇచ్చేందుకు తెదేపా అధిష్టానం ససేమిరా అంది. దీంతో అసంతృప్తితో ఉన్న తిక్కారెడ్డి కూడా పార్టీ మారతారంటూ వార్తలు వచ్చాయి. కాంగ్రెస్‌పార్టీ నేతలు ఆయనను తమ పార్టీలోకి రావలసిందిగా ఆహ్వానించారు. ఇదే సమయంలో బిటి నాయుడు వైఫల్యాల కారణంగా ఎదురైన ఇబ్బందులు, అసమ్మతికి చెక్ పెట్టకపోతే కర్నూలు జిల్లాలో విజయం అసాధ్యమని భావించిన తెదేపా అధిష్టానం తిక్కారెడ్డికి అధ్యక్ష బాధ్యతలు అప్పగించింది. మరి ఆయన ఏ మేరకు విజయం సాధిస్తారో చూడాలి.

# తెదేపా జిల్లా అధ్యక్షునిగా తిక్కారెడ్డి

(మొదటి పేజి తరువాయి)

సోమవారం సాయంత్రం పార్టీ జిల్లా కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆలూరు, కోడుమూరు నియోజకవర్గాలకు చెందిన కీ లకమైన నేతలు పార్టీని వీడి వైకాపాలో చేరిన రెండురోజుల్లోనే తెదేపా అధిష్టానం ఇలాంటి నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. సరిగ్గా ఎనిమిది నెలల క్రితం అప్పటి వరకు జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉన్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు స్థానంలో బోయ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న బిటి నాయుడుకు బాధ్యతలు అప్పగించింది అధిష్టానం. ఇదే సమయంలో నంద్యాల జిల్లాకు మల్లెల రాజశేఖర్‌కు జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించింది. అప్పటి వరకు నంద్యాల జిల్లా అధ్యక్షునిగా గౌరు వెంకటరెడ్డి ఆ బాధ్యతల్లో ఉన్నారు. రెండు జిల్లాలకు బిసి సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు నేతలను అధ్యక్షులుగా చేసిన తెదేపా అధిష్టానం ఇప్పుడు బిటి నాయుడును రాత్రికి రాత్రి మార్చేసింది. కర్నూలు జిల్లాలో కీలకమైన నేతలు పార్టీని వీడి వైకాపాలో చేరడమే బిటి నాయుడుకు శాపంగా మారిందనడంలో ఎలాంటి సందేహం లేదు. జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో కీలకమైన బోయ సామాజిక వర్గానికి చెందిన బిటి నాయుడును తప్పని సరి పరిస్థితుల్లోనే తప్పించినట్లు తెలుస్తోంది. ఈ ఎన్నికల్లో వైకాపా బోయ సామాజిక వర్గానికి చెందిన బివై రామయ్యకు టికెట్ ఇవ్వడంతో అంతే బలమైన కురువ సామాజిక వర్గానికి చెందిన బస్తిపాటి నాగరాజుకు తెదేపా కర్నూలు పార్లమెంట్ టికెట్ ఇచ్చింది. ఇలాంటి సమయంలో బోయ సామాజిక వర్గానికి చెందిన బిటి నాయుడును జిల్లా అధ్యక్ష బాధ్యతల నుండి తప్పించిన తెదేపా అధిష్టానం వారిని ఎలా బుజ్జగిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. జిల్లా అధ్యక్ష బాధ్యతల్లో తిక్కారెడ్డిని కూర్చోబెట్టిన అధిష్టానం బోయలు ఆగ్రహించకుండా చూసుకునేందుకు బిటి నాయుడును పార్లమెంట్ ఎన్నికల ఇంఛార్జ్‌గా నియమించింది. అయితే అప్పుడే పార్టీలోని బోయలు కొందరు ధిక్కార స్వరాన్ని వినిపిస్తున్నట్లు తెలుస్తోంది. సోమవారం సాయంత్రం జిల్లా తెదేపా కార్యాలయంలో తిక్కారెడ్డి జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన సమయంలోనే ఈ నిర్ణయంతో బోయలు ఆగ్రహంగా ఉన్నట్లు తేటతెల్లమైంది. అటు పోతే నుయ్యి, ఇటుపోతే గొయ్యి అన్నట్లుగా తయారైంది తెదేపా పరిస్థితి. మరి దీన్ని తెదేపా అధిష్టానం ఎలా చల్లారుస్తుందో చూడాలి. కర్నూలు జిల్లాలో పార్టీని ఒక్కతాటిపై నడిపే నాయకుడు లేకపోవడంతోనే కొత్త తలనొప్పులు వస్తున్నాయన్నది పార్టీ వర్గాల మాటగా వినిపిస్తోంది.కోట్ల లాంటి సీనియర్ నాయకులను కర్నూలు పార్లమెంట్ నుండి తప్పించి నంద్యాల జిల్లాలోని డోన్ నియోజకవర్గానికి పంపించిన అధిష్టానం ఆ ఫలితాన్ని అనుభవిస్తోందని ఇటీవలే పార్టీలో చేరిన ఒక కీలకనేత వ్యాఖ్యానించారు. ఒక కుటుంబానికి ఒకే టికెట్ అంటూ సీనియర్ రాజకీయ కుటుంబాల్లో ఇద్దరికి టికెట్ ఇచ్చేందుకు నిరాకరించిన తెదేపా అధిష్టానం రాష్ట్రంలో మిగిలిన నియోజకవర్గాల్లో మాత్రం ఆ సూత్రాన్ని పక్కన పెట్టడం కర్నూలు జిల్లా నేతలకు మింగుడుపడడం లేదు. ఇక్కడ మాత్రమే అలాంటి నిర్ణయం ఏమిటని తెదేపాలోని చాలా వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. ఇది కూడా పార్టీలో తీవ్ర అసంతృప్తిని రగిలిస్తోంది.



**బాగా పని చేయాలి లేకుంటే తప్పిస్తారు జాగ్రత్త:** నూతన అధ్యక్షునిగా నియమితులైన తిక్కారెడ్డి బాధ్యతలు స్వీకరించిన సమయంలో మాట్లాడిన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు తిక్కారెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ జాగ్రత్త గా పని చే యకపోతే నిన్నూ తప్పిస్తారు జాగ్రత్త అంటూ హెచ్చరించారు. దీంతో బిటి నాయుడును అందుకే తప్పించారా? 2023లో మిమ్మల్నీ అందుకే తప్పించారా? అంటూ పారీ కేడర్ నుండి గుసగుసలు వినిపించాయి. పార్టీ నూతన అధ్యక్షునిగా అండగా నిలుస్తామని సోమిశెట్టి హామీ ఇచ్చారు.

**ఆళ్లగడ్డలో అఖిల బలహీనంగా ఉన్నారు : పరిశీలకుడు కెవి. సుబ్బారెడ్డి :**



ఆళ్లగడ్డలో పార్టీ అభ్యర్థి భూమా అఖిల ప్రియ బలహీనంగా ఉన్నారు. పార్టీ ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిశీలకునిగా నియమించిన నేపథ్యంలో ఆమెను గెలిపించుకు వచ్చే బాధ్యత తీసుకుంటా అంటూ కెవి సుబ్బా రెడ్డి సంస్థల అధినేత కెవి సుబ్బారెడ్డి అనడం చర్చనీయాంశమైంది. కర్నూలులో భరత్ గెలుపు ఖాయమంటూ మాట్లాడిన సుబ్బారెడ్డి అఖిలప్రియ బలహీనంగా ఉన్నారన్నారు.

# పలు సెంటర్లలో అగ్ని మాపక వారోత్సవాలు



**కోడుమూరు మేజర్ న్యూస్:** అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా సోమవారం అగ్నిమాపక సిబ్బంది పట్టణంలోని పలు సెంటర్లలో అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించారు. కోట్ల సర్కిల్ ,బోయగిరి, కొత్త బస్టాండ్ సెంటర్లలో నిర్వహించిన అగ్నిమాపక వారోత్సవాలలో అగ్ని ప్రమాదం సంబంధించినప్పుడు పాటించాల్సిన నియమాలు సూచనలను అగ్నిమాపక సిబ్బంది వివరించారు.



అగ్నిప్రమాదం సంబంధించినప్పుడు ప్రాథమిక దశలలో మంటలను ఎలా అర్పాలి అనే విషయాలను సిబ్బంది ప్రాక్టికల్ గా డెమో ద్వారా చూపించారు. అగ్నిమాపక సిబ్బంది చేపట్టిన నీటి నీటి విన్యాసాలను ప్రజలు ఆసక్తికరంగా తిలకించారు. అగ్ని ప్రమాదాలు సంబంధించినప్పుడు ఎటువంటి చర్యలు తీసుకోవాలో తెలిపే కరపత్రాలను వారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రాధికారి మహబూబ్ దౌలత్, సత్యము, శ్రీనివాసులు,అనిల్ కుమార్, దివాకర్ రెడ్డి, ఉమా బ్రహ్మేశ్వర రావు, గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి విజయానికి సమిష్టిగా కృషి చేద్దాం

## మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ

**డోన్, మేజర్‌న్యూస్ :** రాబోయే సార్వత్రిక ఎన్నికలలో తన భర్త తెలుగుదేశం పార్టీ డోన్ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి విజయానికి సమిష్టిగా కృషి చేసి, అధిక మెజార్టీతో గెలిపించుకుందామని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. సోమవారం పట్టణంలోని చిగురుమానుపేటలో మాజీ సర్పంచ్ టిఈ.పెద్దకేశవయ్యగౌడ్ ఆహ్వానం మేరకు కోట్ల సుజాతమ్మ ఆయన స్వగృహానికి వెళ్ళారు. ఈ సందర్భంగా టిఈ.పెద్దకేశవయ్యగౌడ్ ఆధ్వర్యంలో కోట్ల సుజాతమ్మ సమక్షంలో చిగురుమానుపేటకు చెందిన కొందరు తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో బాబఫకృద్దీన్, గుండు ఖాశీం, ఈనుష్‌భాష, మొలకన్న వలి, బలిజ హేమలత, బోయ లక్ష్మిదేవితో పాటు మరో 20 మంది



కోట్ల సుజాతమ్మ సమక్షంలో టిడిపిలో చేరిన చిగురుమాన్‌పేట వాసులు

చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు టిఈ.శేషఫణిగౌడ్, చక్రపాణిగౌడ్, శేఖర్‌గౌడ్, రామగోపాల్, టిఈ.నాగరాజుగౌడ్, కాంతు తదితరులు హజరైయ్యారు.



పార్టీలో చేరిన మహిళలతో బీసీ ఇందిరమ్మ

## టీడీపీలో చేరిన
# బొందలదిన్నె గ్రామ దళిత మహిళలు

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** బనగానపల్లె నియోజకవర్గ పరిధిలోని సంజామల మండలం భాగ్యమ్మ , శాంతి, కుమారి, రమణమ్మ, బాలమ్మ, మేరమ్మ, భాగ్యలక్ష్మి, వెంకటమ్మ, లీలావతి, ఆంజనమ్మ, రత్నమ్మ, తదితర 12 దళిత కుటుంబాల మహిళలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వీరికి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ కండువాను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలకు సంవత్సరానికి 3గ్యాస్ సిలిండర్లు మరియు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, ఆడబిడ్డ నిధి కింద ప్రతి నెల రూ.1500, తల్లికి వందనం ద్వార చదువుకునే విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.15వేలు అందించడం జరుగుతుందని తెలిపారు.

## టీడీపీ రాష్ట్ర కార్యదర్శులుగా
# చల్లా, కాటసాని

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** ఇటీవల వైకాపా నుండి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సమక్షంలో టీడీపీలో చేరిన కాటసాని చంద్రశేఖర్ రెడ్డి మరియు చల్లా విజయ భాస్కర్ రెడ్డిలను బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి చొరవతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులుగా నియమించడం జరిగింది. వీరికి పార్టీలో రాష్ట్రస్థాయి పదవులు కల్పించడంతో వారి అభిమానులు టీడీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేసి వారికి శుభాకాంక్షలను తెలిపారు.



టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికైన కాటసాని చంద్రశేఖర్‌రెడ్డి

## క్రైమ్ స్పాట్

# 12 బాక్సుల కర్ణాటక మద్యం స్వాధీనం

**ఆదోనిరూరల్, మేజర్‌న్యూస్ :** కర్ణాటకకు చెందిన వెంకటేష్, హోళగుందకు చెందిన చిదానందలు ద్విచక్ర వాహనంలో కర్ణాటకమద్యం తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో, శిరుగుప్ప చెక్ పోస్టు వద్ద అదుపులో తీసుకొని 12 బాక్సుల కర్ణాటక మద్యంను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్.ఐ శ్రీనివాసులు తెలిపారు. అనంతరం ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇస్వీ పోలీసులు తెలియజేశారు.



కర్ణాటక మద్యంను చూపిస్తున్న ఇస్వీ పోలీసులు

# గుండెపోటుతో ఎస్.పి.జి హైస్కూల్ ఉపాధ్యాయుడు మృతి



**చాగలమర్రి, మేజర్‌న్యూస్ :** చాగలమర్రి మండల పరిధిలోని ముత్యాలపాడు గ్రామంలో ఎస్పీజీ ఎయిడెడ్ హై స్కూల్ లో పనిచేస్తున్న సుగుణ పాల్ (57) అనే ఉపాధ్యాయుడు గుండెపోటుతో మృతి చెందాడు. సుగుణపాల గత రెండు రోజులుగా అస్వస్థకు గురై చికిత్స పొందుతూ ఆకస్మికంగా మృతి చెందాడు. ఆయన మృతి పట్ల ప్రధానోపాధ్యాయురాలు నళిని ప్రియదర్శిని తోటి ఉపాధ్యాయులు సంతాపాన్ని వ్యక్తపరిచారు. సుగుణ పాల్ విద్యార్థులతో ఉపాధ్యాయులతో స్నేహశీలిగా మెలిగే వ్యక్తిని ఆయన మృతి పాఠశాలకే తీరని లోటని వారు తెలిపారు. సుగుణపాల మృతి పట్ల ఎస్టియు, యుటిఎఫ్, పిఆర్టియులతో పాటు పలు ఉపాధ్యాయ సంఘాలు ఎస్ పి జి హై స్కూల్ కరస్పాండెంట్ రెవరెండ్ సంజీవరాయి ముత్యాలపాడు వైఎస్ఆర్సిపి నాయకులు సిసు రమేష్, పవన్ కుమార్ గౌడ్ సుబ్బరాయుడు పలువురు సంతాపం తెలిపారు.

# మద్యం బాటిళ్లు పట్టివేత

**చాగలమర్రి, మేజర్‌న్యూస్ :** చాగలమరిలోని బుగ్గ వ్యవస్థ అవితికి చెందిన గరీబ్ మహబూబ్‌బాషా అనే వ్యక్తి నుండి 23 మద్యం క్వార్టర్ బాటిల్లను స్వాధీనుపరచుకున్నట్లు ఎస్సై రమణయ్య తెలిపారు. కేసు నమోదు చేశామని ఆయన తెలిపారు.

# నందమూరి బాలకృష్ణ రోడ్‌షోను విజయవంతం చేయండి

**మంత్రాలయంరూరల్, మేజర్‌న్యూస్ :** మంత్రాలయం నియోజకవర్గంలో జరుగు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రోడ్‌షోను విజయవంతం చేయాలని



కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న తిక్కారెడ్డి

టీడీపీ కర్నూలు జిల్లా నూతన అధ్యక్షుడు తిక్కారెడ్డి, మంత్రాలయం ఉమ్మడి టీడీపీ ఎమ్మెల్యే రాఘవేంద్రరెడ్డి పిలుపునిచ్చారు. మంత్రాలయం టీడీపీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, రాఘవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల, నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మంగళవారం మంత్రాలయం నియోజకవర్గంలో బాలకృష్ణ రోడ్‌షోకు నందమూరి అభిమానులు, జనసేన, బిజెపి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామకృష్ణారెడ్డి, పన్నాగ వెంకటేష్ స్వామి, సుధీర్ రెడ్డి, యువ నాయకులు దీపక్ తేజ, రాకేష్ రెడ్డి, చెన్నబసప్ప, వెంకటపతి రాజు, హనుమప్ప గౌడ్, కోట్రేష్ గౌడ్, బాబురావు, భరద్వాజ్, జనసేన ఏసేబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశైలం నియోజకవర్గంలో దూసుకుపోతున్న సైకిల్...
# గెలుపు తథ్యమంటున్న బుడ్డా

- టిడిపిలో పండుగలా కొనసాగుతున్న చేరికలు
- బుడ్డా, బైరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరిన 5, 8, 12 వార్డు కౌన్సిలర్లు
- శ్రీశైలం గడ్డపై పచ్చజెండా ఎగరేస్తామంటున్న బుడ్డా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఎన్నికల నగరా మోగడంతో శ్రీశైలం నియోజకవర్గంలో టిడిపికి బలం పుంజుకుంటుంది. నియోజకవర్గ కేంద్రం ఆత్మకూరుతో పాటు అన్ని మండలాల్లో చేరికల పర్వం పండుగలా సాగుతోంది. వైసిపి అరాచక పాలనకు విసుగు చెందిన స్వచ్ఛందంగా టిడిపిలో చేరేందుకు ప్రజలతో పాటు వైసిపికి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు బారులు తీరుతున్నారు. దీంతో నియోజకవర్గంలో సైకిల్ దూసుకపోతుందని, శ్రీశైలం గడ్డపై పచ్చజెండా ఎగరడం ఖాయమంటూ ప్రజలు టిడిపి పాలనను కోరుకుంటున్నారని, గెలుపు తథ్యమంటూ బుడ్డా ధీమా వ్యక్తం చేస్తున్నారు. సోమవారం పట్టణంలోని 5,8,12 వార్డులకు చెందిన కౌన్సిలర్లు, మండలంలోని సిద్దాపురం, నల్వకాల్వ, కురుకుంద, కొత్తరామాపురం, కరివేన గ్రామాలకు చెందిన నాయకులు, ప్రజలు వైసిపి పార్టీని వీడి టిడిపిలో చేరారు. 5వ వార్డుకు చెందిన గౌస్‌లాజం ఆధ్వర్యంలో 150 కుటుంబాలు, 12వ వార్డుకు చెందిన కౌన్సిలర్ అఫ్రోజ్ జహా, బోర్‌వెల్



వైసిపిని వీడి బుడ్డా సమక్షంలో టిడిపిలో చేరుతున్న కౌన్సిలర్లు

రహిమాన్ ఆధ్వర్యంలో 50 కుటుంబాలు, 8వ వార్డుకు చెందిన మొహబ్‌తుల్లా ఆధ్వర్యంలో 150 కుటుంబాలు, కరివేన గ్రామంలో వైసిపి సీనియర్ నాయకులు కొండలరావు ఆద్వర్యంలో పలు కుటుంబాలు పార్టీలో చేరగా మాజి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, బైరెడ్డి రాజశేఖర్ రెడ్డిలు పార్టీ కండువాలతో సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బుడ్డా మాట్లాడుతూ వైసిపి పాలనతో విసుగు చెందిన ప్రజలు టిడిపి పాలనను కోరుకుంటున్నారని, స్వచ్ఛందంగా పార్టీలో



సమావేశంలో మాట్లాడుతున్న బుడ్డా రాజశేఖర్‌రెడ్డి

చేరుతుండడంతో గెలుపుఖాయమైందని అన్నారు. ఇక వైసిపికి కాలం చెల్లిందని, కొద్ది రోజుల్లోనే ఓటు ద్వారా వైసిపికి బుద్ధి చెప్పి ఇంటికి సాగనంపేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. ఎన్ని కుట్రలు పన్నా, ఎన్ని డ్రామాలు ఆడినా ప్రజలు నమ్మె స్థితిలో లేరన్నారు. ప్రజల సానుభూతి సంపాదించేందుకు రాళ్ల దాడి అంటూ కుద్ర రాజకీయాలకు తెరలేపారని, ఇక వైసిపి ఆటలు సాగవన్నారు. శ్రీశైలం గడ్డపై ఎగరవేసి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు గెలుపుకు కానుకగా ఇస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం | 16 ఏప్రిల్ 2024

## టీడీపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** గ్రామాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని పాణ్యం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గౌరుచరితా రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వెంకటాపురం, చెన్నంశెట్టిపల్లె, కొమరోలు, సోమయాజులపల్లె, కాల్వ తాండ గ్రామాల్లో సోమవారం ఆమె రోడ్‌షో నిర్వహించారు. ఈసందర్భంగా చెన్నంశెట్టిపల్లె, కొమరోలు గ్రామాలకు చెందిన 40వైసీపీ కుటుంబాలు గౌరుచరితారెడ్డి సమక్షంలో టీడీపీలో చేరాయి. కొమరోలు గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు సీఎం వెంకటేశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి, చెన్నంశెట్టిపల్లె గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు తిమ్మారెడ్డి, వెంకటేశ్వర్లు, కటారి శివతోపాటు 40కుటుంబాలు గౌరుచరితారెడ్డి, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ ఆధ్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



టీడీపీలో చేరుతున్న దృశ్యం

## టీడీపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి



టీడీపీలో చేరిన యువకులు

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** టీడీపీలో చేరిన కార్యకర్తలు టీడీపీ అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేయాలని కోడుమూరు నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు డి.విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. దిన్నెదేవరపాడు గ్రామానికి చెందిన కళ్యాణ్, శంకర్, అరుణ్తోపేఆటు మరో 30మంది సోమవారం విష్ణువర్ధన్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కోడుమూరు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరిని అధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాధవస్వామి, మోహన్‌రెడ్డి, నరసింహులు, లక్ష్మన్న, ప్రతాప్, ఆంజనేయులు, మున్నా పాల్గొన్నారు.

## టీడీపీతోనే అన్ని వర్గాలకు న్యాయం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** టీడీపీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని టీడీపీ నేతలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని రాతన గ్రామంలో జయహో బీసీ, బీసీ డిక్లరేషన్ కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, టీడీపీ రాష్ట్ర తెలుగు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మనోహర్‌చౌదరి, టీడీపీ సీనియర్ నాయకులు అమీనాబాద్ సురేష్‌చౌదరి, మధుబాబుచౌదరి, క్రిష్ణమూర్తి చౌదరి, మాజీ సర్పంచ్ మలికార్జున, వీరశైవ లింగాయత్ కర్నూలు జిల్లా సభ్యులు బాదడ కౌశిక్‌కుమార్‌లు మాట్లాడతూ రాష్ట్రాభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తిరుపాల్‌నాయుడు, ఈరమ్మ, బీసీ వెంకటస్వామి, తిమ్మయ్యచౌదరి, చంద్రశేఖర్‌యాదవ్, మాబాష, సంజీవచౌదరి, శ్రీనివాసగౌడ్, కొట్టాల వెంకటరామ్‌చౌదరి, బర్మా వీరేష్, శ్రీనివాసగౌడ్, సంగాల క్రిష్ణ, ప్రతాప్‌యాదవ్ పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

# మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తుంది

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** వైసీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వసుందని, పేద ప్రజలకు మరింత మంచి జరుగుతుందని కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మణిగాంధీ, కర్నూలు వైసీపీ ఎంపీ అభ్యర్థి బి.వై.రామయ్య, కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ అన్నారు. సోమవారం కర్నూలు మండలం అంబేద్కర్ నగర్, దిన్నెదేవరపాడు గ్రామాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ పార్టీ నాయకులు, యువకులు బాణసంచ పేల్చి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి లబ్ధి చేకూర్చిన నాయకుడు వై.ఎస్‌జగన్ అన్నారు. జగనన్న ప్రభుత్వం ద్వారా అన్ని వర్గాలకు మంచి జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి ఓట్లు వేసి గెలిపించాలన్నారు. అప్పుడ మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ప్రసన్నకుమార్, మహబూబ్‌బాష, శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ పెరుగు శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీ రామనాథ్‌రెడ్డి, అఖిలేష్‌రెడ్డి, శేషిరెడ్డి, హరినాథ్‌రెడ్డి, వెంకాయపల్లె ఎల్లమ్మ దేవస్థాన చైర్మన్ మహేశ్వరరెడ్డి, ఎంపీటీసీ హనుమంతు, ఉల్చాల విష్ణువర్ధన్‌రెడ్డి, గొందిరపర్ల సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ చిన్నలక్ష్మన్న, మహానందిరెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, వైసీపీ నాయకులు బోయ వెంకటేష్, గొందిపర్ల ప్రసాద్, ఆదాం, మధుశేఖర్, ఈశ్వరయ్య, చిన్న ఆదిశేషులు, రామరాజు, గోపాల్, ప్రభుదాస్, దావీద్, పింజలి మౌలాలి, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

## నామినేషన్స్ హెల్ప్ డెస్క్ ప్రారంభం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు 137 కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి భార్గవతేజ తెలిపారు. ఈ నెల 18వతేదీ నుంచి 25వతేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ జరుగుతుందన్నారు. ఇందుకోసం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామన్నారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఈ హెల్ప్ డెస్క్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



హెల్ప్ డెస్క్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

## ఆదరించి గెలిపించండి... అభివృద్ధి చేస్తా : వీరభద్రగౌడ

★ దూదేకులానికి చెందిన 150 కుటుంబాలు టీడీపీలో చేరిక



విజయం మాదే అంటున్న టీడీపీ అభ్యర్థి వీరభద్రగౌడ

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించండి అభివృద్ధి చేస్తానని ఆలూరు స్థానం టీడీపీ అభ్యర్థి బి.వీరభద్రగౌడ అన్నారు. సోమవారం సాయంత్రం హొళగుంద రాజానగర్ కాలనిలో ఆయన పర్యటించారు. ఆయనకు డప్పులతో ఘన స్వాగతం పలికారు. దూదేకుల సంఘం ఆలూరు తాలుకా అధ్యక్షుడు శాలేసాబ్ ఆధ్వర్యంలో కాలనిలో వైసీపీ పార్టీని వీడి 150 కుటుంభాలు టీడీపీలో చేరారు.వారికి అభ్యర్థి వీరభద్రగౌడ పార్టీ కండావాలను వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు.మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశ పెట్టారని ఎన్నికల్లో గెలిస్తే తప్పక అమూలు చేస్తారని భరోసా ఇచ్చారు. టీడీపీతోనే అన్ని విధాలుగా అభివృద్ధి జరగుతుందన్నారు. అనంతరం మండలంలోని వందవాగలి, గజ్జహళ్లి గ్రామంలో పర్యటించి ప్రచారం చేశారు. ఈ కార్యాక్రమంలో పార్టీ మండల కన్వినర్ తిప్పయ్య, సీనియర్ నాయకులు గోవిందగౌడ్, పోంపాపతి, మహమ్మద్ ఆదాం, పీరన్న, వీరనగౌడ, బసవ, తోక వెంకటేశ్, కోసేర్ సాయిబేశ్, గాదిలింగ, బిజేపీ నాయకులు ఏఈఎన్ ప్రసాద్, జనసేనా నాయకులు పాల్గొన్నారు.

# వైయస్ జగన్ రాక్షస పాలనను తరిమేద్దాం

- ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు ప్రజలే నడుం బిగించాలి
- టిడిపిని గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం

**కోడుమూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో రాక్షస పాలన ధర్మికొట్టాలంటే తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎదురూరు విష్ణువర్ధన్ రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి బస్తిపాడు నాగరాజులు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు పట్టణంలో సోమవారం తెలుగుదేశం పార్టీ భారీ ఎత్తున ర్యాలీని నిర్వహించింది. ర్యాలీ కార్యక్రమానికి విచ్చేసిన టిడిపి నాయకులకు ప్రజలు పెద్ద ఎత్తున బ్రహ్మరథం పట్టారు. నూతన పెట్రోల్ బంక్ నుండి విష్ణు సేన నాయకులు, కార్యకర్తలు, పార్టీ నేతలు, కార్యకర్తలు అభిమానులు, జనసేనాని అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. బైకు ర్యాలిని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎదురూరు విష్ణువర్ధన్ రెడ్డి పార్లమెంటు అభ్యర్థి బస్తిపాడు నాగరాజుకు పూలమాలలు వేసి డప్పుల వాయిద్యాల మధ్య ఈలలు, కేరింతలతో పూల వర్షం కురిపిస్తూ ర్యాలీకి అడుగడుగున ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఎదురూరు విష్ణువర్ధన్ రెడ్డి పార్లమెంట్ అభ్యర్థి బస్తిపాడు నాగరాజు,టిడిపి రాష్ట్ర సిసిఎల్ ఆర్గనైజర్ కిరణ్మయి,అమ్మడగుంట్ల కృష్ణారెడ్డి, ముల్లగుర్తి విష్ణువర్ధన్ రెడ్డి, మల్లికార్జున గౌడ్ లను ప్రచార రథం పై నుండి ప్రజలకు విజయ సంకేతాన్ని చూపించారు . ఈ ర్యాలీ స్థానిక పెట్రోల్ బంక్ నుండి పాత బస్టాండ్ మెయిన్ బజార్ మోమిన్ వీధి నుండి ర్యాలీ పాత బస్టాండ్ కు చేరుకుంది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ



సీనియర్ నాయకులు ఎదురు విష్ణువర్ధన్ రెడ్డి, పార్లమెంటు అభ్యర్థి బస్తిపాడు నాగరాజులు మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్ జగన్ పాలనలో గుండాయిజం, రౌడీయిజం, ఇసుక మాఫియా, గంజాయి మాఫియా, భూ అక్రమ దందా లతో ఐదు సంవత్సరాల పాటు పరిపాలన సాగిందని వైఎస్ జగన్ పాలన పై రాష్ట్ర ప్రజల విసుకు చెందారని వారు విమర్శించారు. కర్నూలు పార్లమెంటు పరిధిలో గాని కోడుమూరు నియోజకవర్గ పరిధిలో గాని ఎక్కడ అభివృద్ధి జరగలేదని వారు ధ్వజమెత్తారు. ఈ రాక్షస పాలన తరిమేయాలంటే రానున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా బస్తిపాడు నాగరాజు, ఎమ్మెల్యే అభ్యర్థిగా బొగ్గుల దస్తగిరికి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. జరగనున్న ఎన్నికల కురుక్షేత్ర యుద్ధంలో న్యాయాన్ని గెలిపించడానికి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు కావాలంటే నారా చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రి చేసుకోవాలని దీనికి ప్రజలే కంకణ బద్ధులై నడుం బిగించాలని వారు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ ఇంచార్జిగా ఉన్నప్పుడు సాగునీటి ,తాగునీటి కష్టాలను తీర్చడానికి కృషి చేశానని, అదేవిధంగా తాను ఎల్లప్పుడూ ఎప్పుడు పదవులు ఆశించలేదని పదవుల కోసం పాకులాడే వ్యక్తిని కానని ప్రజా సమస్యల కోసమే నిత్యం పరితపించేవాడినని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే చెక్ డ్యాముల నిర్మాణం అదేవిధంగా కొత్తపల్లి చెరువు నిర్మాణం ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి కొళాయి నీటిని అందించే విధంగా కృషి చేస్తానని ఎదురూరు విష్ణువర్ధన్ రెడ్డి ప్రజలకి హామీ ఇచ్చారు. మే 13న జరిగే ఎన్నికల రణక్షేత్రంలో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో గెలిపిస్తే కోడుమూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి



పథంలో నడిపించే బాధ్యత నాదేనని ఎదురూరు విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా ఈ ర్యాలీ కార్యక్రమానికి ప్రతి గ్రామం నుండి స్వచ్ఛందంగా విచ్చేసిన కార్యకర్తలకు అభిమానులకు, జనసేన నాయకులకు బిజెపి పార్టీ వారికి ప్రత్యేకమైన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు ఎల్లప్ప నాయుడు, రవీంద్ర గౌడ్, బాలకిట్టు, బలరాం,గోపాల్ నాయుడు, గంగాధర్ నాయుడు, బ్రిటిష్ రాముడు, హరిజన రవి, లతో పాటిగా పులకుర్తి త్రివేది యాదవ్, సురేంద్ర నాయుడు, వర్కూరు కృష్ణ,రాముడు, ప్రతాపు, అయ్యప్ప, తోటయ్య, అమరగుంట్ల నాయకులు ఆచారి,రమేష్, సురేష్, శ్రీనివాసులు ముల్లగుర్తి నాగేష్, ఈశ్వరప్ప, మధు, మాధవస్వామి, ప్యాలకుర్తి, రాఘవేంద్ర యాదవ్, విజయ్ యాదవ్, వెంకటేశ్వర్లు యాదవ్, అనుగొండ వెంకటేష్, రామకృష్ణారెడ్డి, గోరంట్ల కున్నూరు మధు,గూడూరు సుందరరాజు, నాగప్పయాదవ్, పెంచికలపాడు సురేష్, బెల్గల్ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బీమా సొమ్ము కోసమే... సినీ పక్కీలో హత్య

**- ముద్దాయిలను అరెస్టు చేసిన పోలీసులు**
**- జిల్లా అడిషనల్ ఎస్పీ ప్రవీణ్‌కుమార్**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** వ్యాపారంలో చేస్తు అప్పుల బాధలో మునిగిన ఓ వ్యక్తి అప్పుల ఊబిలో నుంచి కోలుకునేందుకు సీని పిక్కీలో మరో వ్యక్తిని హత్య చేసి తాను చనిపోయినట్లు చిత్రీకరించి బీమా సొమ్మును పొందాలకున్న సంఘటన ఆత్మకూరు పోలీసు డివిజన్ పరిధిలోని పాములపాడులో చోటు చేసుకుంది. సోమవారం సిఐ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ ఎస్పీ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పాములపాడు గ్రామానికి చెందిన షేక్ ఫారూక్ అనే వ్యక్తి ఎకె ట్రేడర్స్ నిర్వహించడంతో పాటు రైతుల వద్ద నుంచి ధాన్య కొనుగోలు చేసే వ్యాపారం చేసేవాడు. అయితే వ్యాపారంలో నష్టవచ్చి దాదాపు కోటి రూపాయల దాకా నష్టం రావడంతో పథకం ప్రకారమే హత్య చేసేందుకు పూనుకున్నట్లు తెలిపారు.


పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ ప్రవీణ్‌కుమార్

ఏప్రిల్ 1వ తేదిన చెల్లిమిల్లా గ్రామానికి చెందిన మతిస్థితిమితం లేని ప్రతాప్ అనే వ్యక్తికి మద్యం తాగించి ఎకె ట్రేడర్స్‌లో హతమర్చాడన్నారు. ఎకె ట్రేడర్స్ గదిలో గోనే సంచులు కుట్టే పురితో గొంతుకు బిగించి హత్యయత్నం చేశారు. ఇంకా ప్రాణం ఉండడంతో గొంతు నులిపి చంపి విద్యుత్ షాక్‌తో చనిపోయినట్లు చిత్రీకరించారు. అయితే ఆ ప్రమాదంలో చనిపోయిందని ఫరూక్ అనే వ్యక్తి అని నమ్మబలికించి అంత్యక్రియలు సైతం చేయించారు. ఫరూక్ కుమారుడు అక్బర్ కూడా తన తండ్రే చనిపోయినట్లు నమ్మించారు. కొద్ది రోజలకు చెల్లిమిల్ల గ్రామానికి చెందిన శెట్టి స్వరూప తన భర్త ప్రతాప్ కనిపించడం లేదని పాములపాడు పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేసింది. ఎకె ట్రేడర్స్‌లో దొరికిన అంగి, బనియన్ లాంటివి చూపించడంతో ఇవి తన భర్తేవేనని స్వరూప నిర్ధారించారన్నారు. దీంతో రంగ ప్రవేశం చేసిన ఆత్మకూరు డిఎస్పి శ్రీనివాసరావు, సిఐ నాగభూషణ్, పాములపాడు ఎస్ఐ అశోక్‌లతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి శవాన్ని వెలికి తీసి తిరిగి పంచనామ చేయించడం జరిగిందన్నారు. ప్రతాప్ శవమేనని నిర్ధారణ కావడంతో పోలీసులు కేసు నమోదు చేసి ముద్దాయిల కోసం గాలింపు చర్యలు చేపట్టి అదుపులోకి తీసుకొన్నారని అన్నారు. వీరిని కోర్టులో హాజరు పర్చడం జరిగిందన్నారు. అత్యంత చాకచక్యంగా కేసును చేదించిన డిఎస్పీ, సిఐ, ఎస్ఐ, సిబ్బందిని జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి అభినందించినట్లు తెలిపారు.

## 20వ వార్డులో ఎమ్మెల్యే కాటసాని ఎన్నికల ప్రచారం



**కల్లూరు మేజర్ న్యూస్ :** పాణ్యం నియోజకవర్గ పరిధి కల్లూరు అర్బన్ 20వ వార్డులో ఎమ్మెల్యే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఇంటింటికీ వెళ్ళి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వేయించి జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రి ని చేసుకుందాం అని చెబుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో 20వ వార్డు కార్పొరేటర్ లక్ష్మారెడ్డి, సంఘాల సుదర్శన్ రెడ్డి , కల్లూర్ సింగిల్ విండో అధ్యక్షుడు శివశంకర్ రెడ్డి,వైసిపి నాయకులు సుకుమార్, సిహెచ్ మద్దయ్య,అర్బన్ లోని పలువురు కార్పొరేటర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## టిడిపి పాలనలో బీసీలకు పెద్దపీట

**బీసీ సెల్ అధ్యక్షులు మల్లికార్జున**



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** బీసీల అభివృద్ధి లక్ష్యంగా స్థాపించిన పార్టీ తెలుగు దేశం అని ఆ పార్టీ పాణ్యం బీసీ సెల్ అధ్యక్షులు మల్లికార్జున అన్నారు. పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం, సల్కాపురం గ్రామంలో జయహ బీసీ సభ నిర్వహించారు. నంద్యాల పార్లమెంట్ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి, పాణ్యం టీడీపీ అభ్యర్థి గౌరు చరిత రెడ్డి ఆదేశాల మేరకు జయహెూ బీసి మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా బీసీ సెల్ అధ్యక్షులు మల్లికార్జున, టీడీపీ కల్లూరు మండల అధ్యక్షులు డి రామాంజనేయులు, నాయకులు ఎన్ వి రామకృష్ణ, పెరుగు పురుషోత్తం రెడ్డి, పర్ల మహానంది, క్యాతురు మధు, గంగాధర్ గౌడ్, ఉలిందకొండ ఈ వి రమణ , మాదేశ్, కె ధనుంజయ, మహేష్ గౌడ్, దేవేందర్ రెడ్డి, కె శ్రీనివాసులు, మేకల శేషన్న, కె సోమేశ్వరయ్య, ఆర్ తిరుమలేష్ రెడ్డి, కె బతుకన్న , బి వెంకటేశ్వర్లు , ఆనందం హుస్సేన్, జనసేన సలాం, బీచుపల్లి, సతీష్ కుమార్, బజార్ , కల్లూరు మండల సీనియర్ నాయకులు, బీసీ నాయకులు, సాధికార సంఘ నాయకులు, అన్ని గ్రామాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసే టిడిపి అభ్యర్థులను గెలిపించవలసిందిగా కోరారు.

## ప్రజా సేవకుడికి పట్టం కట్టండి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** ప్రజా సేవకుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి పట్టం కట్టాలని కాటసాని ఉమామహేశ్వరమ్మ అన్నారు. సోమవారం మండల పరిధిలోని గుట్టపాడు, ఉప్పలపాడు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలకు నిత్యం మీకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవలో నిమగ్నమైన కాటసాని రాంభూపాల్‌రెడ్డికి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకుందామని కోరారు. కొందరు అసత్య ఆరోపణలతో అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్నారని, వారిని నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, కర్నూలు డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, జడ్పీటీసీ రంగనాథ్‌గౌడ్, ఎంపీపీ తిప్పన్న, సచివాలయాల జేసీఎస్ కన్వీనర్ లోటరీబాష, వైసీపీ నాయకులు చాంద్‌బాష, లక్ష్మికాంతరెడ్డి, పెద్ద అయపురెడ్డి, తప్పెట స్వాములు, ఆంజనేయులు, అయ్యస్వామి, పుల్లయ్య, దస్తగిరి, వెంకటేశ్వర్లు, నాగశేషులు, మద్దయ్య పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

## మైనార్టీ పెద్దలను కలిసిన రాంపుల్లయ్యాయాదవ్


మైనార్టీ పెద్దలతో రాంపుల్లయ్య యాదవ్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని మైనార్టీ పెద్దలను సోమవారం కాంగ్రెస్ పార్టీ కర్నూలు ఎంపీ అభ్యర్థి లక్కీటు రాంపుల్లయ్య యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. జుబై మౌలానా, భారత్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సలీం, డాక్టర్ రఫిక్, హస్మాన్ బీడీ రఫిక్ భాయిలను కలిశారు. పార్టీకి మద్ధతు ప్రకటించాలని కోరారు.

# చంద్రబాబు హామీలన్నీ మోసపూరితమే.. !!

- ★ 2014లో ఏ ఒక్కటి నెరవేర్చలేదు
- ★ మళ్లీ అధికారం అందిస్తే .. జగనన్న సంక్షేమం ఆపేస్తారు
- ★ ఎన్నికల ప్రచారంలో బుట్టా రేణుక


ఎన్నికల ప్రచారంలో దోభి పనిలో బుట్టా

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** చంద్రబాబు హామీలన్నీ మోసపూరితం అయినవే.. ఏనాడు అధికారంలో ఉన్నా పేదల గురించి ఆలోచించలేదు..ఏ ఒక్క పథకం పేదల కోసం ప్రవేశ పెట్టలేదంటూ ఎమ్మిగనూరు వైకాపా అభ్యర్థి బుట్టారేణుక పేర్కోన్నారు. సోమవారం పట్టణంలో 5 వార్డు నందు ఎన్నికల ప్రచారం చేపట్టారు.. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు చేసిన మోసపూరిత హామీలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు కోరారు. వైకాపా అంటేనే పేదల పార్టీ అని .. మన ముఖ్యమంత్రి జగనన్న పేదల పక్షపాతిగా నవరత్నాలు అందించి ప్రతి ఇంటిని ఆర్థికంగా నిలదొక్కుకునేలా పాలన అందించారన్నారు. విద్యకు పెద్దపీట వేసి అమ్మ ఒడి, విద్యాదీవేన, వసతిదీవెన.. విద్యా కానుక, నాడు- నేడుతో పాఠశాలలకు మహర్ధశ, ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఆరోగ్యశ్రీని 25 లక్షలకు పెంచి ప్రజలకు మేలుచేసిన ఘణతను జగనన్న దక్కించుకున్నారని తెలుపుతూ ముందుకు పోయ్యారు. మళ్లీ మన ముఖ్యమంత్రిగా జగనన్న రావాలంటే తనకు చెల్లిగా గెలిపించి ఎమ్మిగనూరు నుండి కానుకగా పంపాలని.. మీ ఆశీర్వాదంతో గెలిచిన వెంటనే నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటా.. ఇచ్చి మాటను నిలబెట్టుకుంటా అంటూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయిత్ కార్పోరేషన్ చైర్మన్ రుద్రగౌడు,కుర్ని కార్పోరేషన్ చైర్మన్ బుట్టా శారదమ్మ, కౌన్సిలర్ అమాన్ తదితరులు పాల్గొన్నారు.

**పూలచింతలో బుట్టా ప్రతుల్ ..**

రానున్న ఎన్నికల్లో అమ్మ బుట్టారేణుక గెలుపు కోసం ప్రజలు ముందుకు రావాలని కోరుతూ బుట్టా ప్రతుల్ ఎన్నికల ప్రచారం నందవరం మండలం పూలచింతలో సోమవారం కొనసాగించారు. అభివృద్ధి జరగాలంటే వైకాపా పాలన మనకు చాలా అవసరం ఉంది.. అందుకే జగనన్నకు అమ్మ గెలుపును మనందరు కలిసికట్టుగా అందించాలని ఓట్లను అభ్యర్థించారు. రానున్నది మరోమారు జగనన్న పాలనే కావున అమ్మ గెలుపుతో నందవరం మండలం శష్యశామలం చేసుకుందాం అని ఇందుకు మీ అందరి ఓటు బ్యాంకు వైకాపా వైపుకే ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ శివారెడ్డిగౌడు. విరుపాక్షిరెడ్డి, పేట శ్రీనివాసరెడ్డి, సోమన్న, సురేష్గౌడు, గడ్డం బజారి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## 45 కుటుంబాలు టీడీపీలో చేరిక


పార్టీలో చేరిన కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే బీసీ

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** బనగానపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సమక్షంలో బనగానపల్లె పట్టణానికి చెందిన కొండాపేట కాలనీవాసులు దాదాపు 45కుటుంబాలు టీడీపీలో చేరాయి. ఇందులో వైకాపా మాజీ ఎంపీపీ రహీం నాయక్ మరియు ఇతర నాయకులు అబ్దుల్ యూనుస్, జానీ బాష, మా బాష , నూర్ బాష , మాలి, సాదక్, అల్లాబకష్ , గులాం రసూల్ తదితరులను మాజీ ఎమ్మెల్యే కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచితస్థానం కల్పిస్తామని ఐదేళ్లలో జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిపోయిందని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడును చేసుకోవాలని తెలిపారు.

## జగనన్న వెంటే జన ప్రభంజనం..

**జగనన్న సంక్షేమ పథకాలతోనే పేదల జీవితాల్లో వెలుగు**

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో జగనన్న వెంటే జన ప్రభంజనం సాగుతుందని జగనన్న సంక్షేమ పథకాలతోనే పేదల ప్రజల్లో వెలుగులని ఆలూరు వైసిపి ఇంచార్జ్ విరుపాక్షి అన్నారు.సోమవారం వారు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామం నుండి టీడీపీ నుండి వైసీపీలోకి వలసలు వస్తున్నారని అన్నారు. దేవనకొండ, హొలగుంద మండలాల్లో జగనన్న సంక్షేమ పథకాలు కు ఆకర్షితులై పార్టీలోకి వస్తున్నారని అన్నారు. దళిత, బిసి, మైనార్టీలు, టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి జగన్ పై దాడులు చేయడానికి పూనుకున్నారని అన్నారు. రాళ్లతో దాడులు చేసినా మొక్కవోని ధైర్యం తో మేము సిద్ధం యాత్రలను విజయవంతంగా సాగుతున్నాయని అన్నారు.జగనన్న కాలనీల పేరుతో ఎన్నో ఊర్లు నిర్మించారని ఇళ్లలేని పేదవాడు ఉండకూడదని ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించి అందచేశారని తెలిపారు. రైతులకు భరోసా అందించారని విద్యా,వసతి దీవెనలు అందించి యువత ఉచిత చదువులు చదువుకునేలా చేశారని అన్నారు. అలాగే కురువ సంఘం నాయకురాలు శశికళ మాట్లాడుతూ కురువలను గుర్తించిన పార్టీ వైసీపీ అని జిల్లా వైస్ చైర్మన్ తోపాటు మహిళా సంఘం అధ్యక్షురాలు పదవి కురువలకు అందించారని అన్నారు.


విరుపాక్షిని గజమాలతో సత్కరిస్తున్న వైసీపీ నాయకులు

**కనకదాసు విగ్రహానికి పూల మాల వేసిన చంద్రశేఖర్**

హాలహర్వి మండలంలో యువనేత బుసినే చంద్రశేఖర్ కురువ సంఘం నాయకులతో కలిసి కనకదాసు విగ్రహానికి పూలమాల వేశారు. వాల్మికి, కనకదాసులు మహాత్ములని వారు ఎన్నో కావ్యాలతో ప్రజలను అజ్ఞానం నుండి వెలుగులోకి తెచ్చారని అన్నారు. జిల్లాలో ఆలూరు నియోజకవర్గం వైసీపీకి అడ్డాగా మరోసారి నిరూపించాలని అన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

సూర్య మంగళవారం | 16 ఏప్రిల్ 2024

## ప్రజా అధికార పార్టీ కర్నూలు ఎమ్మెల్యేగా మూలింటి సుదర్శన్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:**

ప్రజా అధికార పార్టీ అధ్యక్షునిగా ఉన్న మూలింటి సుదర్శన్ కర్నూలు అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాలకు విద్య, వైద్యం కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తానన్నారు. ఎన్నికల కమిషన్ తన పార్టీని గుర్తించి అసెంబ్లీకి కెమెరాను, పార్లమెంటుకు ట్యూబ్‌లైట్‌ను కేటాయించిందని, తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. జిల్లాలో తమ పార్టీ తరపున పోటీ చేయాలనుకునే వారు 7337 353357 నెంబరును సంప్రదించాలని కోరారు.

# దివ్యాంగులకు అండగా టీడీపీ

**టీడీపీకి మద్దతు తెలిపిన దివ్యాంగులు**



టీడీపీ అభ్యర్థి బీవీతో దివ్యాంగులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** దివ్యాంగులకు అండగా తెలుగుదేశం పార్టీ నిలుస్తుందని , టీడీపీ అధికారంలో రాగానే సూపర్ సిక్స్ పథకాలతో పాటు వారికి రూ.3 వేల నుండి రూ.6 వేలు పింఛన్‌పెంచుతామని భరోసా చంద్రబాబు కల్పించారని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ. జయ నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వికలాంగుల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా బీవీని కలిశారు.రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో విక లాంగుల టీడీపీకి మద్దతు తెలుపుతున్నట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. అనంతరం టీడీపీ అభ్యర్థి బీవీ మాట్లాడుతూ గత ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ డబ్బులు పెంచుతామని చెప్పి మోసం చేశారన్నారు. గతంలో వికలాంగులకు అండగా నిలి చి, వారికి ట్రై సైకిల్స్, వారికి ఆర్థికంగా ప్రోత్సాహం అందించిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. ఎన్నికల్లో వికలాంగులంతా మూకుమ్మడిగా తెలుగుదేశం పార్టీ గెలుపుకై కృషి చేయాలన్నారు. టీడీపీకి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్య క్రమంలో వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, నాయకులు ఎర్రిస్వామి, వీరేష్, నరసింహులు, రామకృష్ణ, రంగన్న, భీమన్న, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ బీసీలను తోలుబొమ్మలను చేసి ఆడించింది

**బడుగు, బలహీన వర్గాలకు అధికారాలు ఉండవు.. అధికారం అంతా వాళ్ల చేతిలోనే**

**ఈ ఐదేళ్లు జైలులో బంధించబడ్డాను..**

**ప్రజల మనిషి బీవీ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**

**కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్ వ్యాఖ్యలు**

**చేనేతలకు ఎల్లవేళలా అండగా ఉంటాం..**

**చేనేత సభలో ఎమ్మిగనూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ**

**టెక్స్ టైల్ పార్క్ కట్టిచ్చి తీరుతాం.. మగ్గం షెడ్లు ఏర్పాటు చేస్తాం**



మాట్లాడుతున్న టీడీపీ అభ్యర్థి బీవీ, ఎంపీ సంజీవ్ కుమార్‌లు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు ఇస్తూ సామాజిక న్యాయం చేస్తున్నామని వైసీపీ ప్రభుత్వం ఎంతో గొప్పలు చెప్పుకుంటోంది. వాల్మీకునికి ఒక టికెట్ ఇచ్చినాం ఇక వాల్మీకులంతా వైసీపీకి ఓటెయ్యండి.. ముస్లింలు, కురువ, చేనేతలు ఇలా కులంకు ఒకరికి టికెట్ ఇచ్చినాం మీరంతా వైసీపీకి ఓటు వెయ్యండి అంటూ వైసీపీ పార్టీ మాలాంటి వాళ్లని తోలుబొమ్మలను చేసి ఇన్నాళ్లు ఆడించి మోసం చేసింది అని కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్ ఆరోపించారు. సోమవారం స్థానిక తేరు బజారులో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థి డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో చేనేత కార్మికులు, చేనేత మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ పార్టీ తీరుపై ఎంపీ సంజీవ్ కుమార్ అసహనం వ్యక్తం చేశారు. ఎంపీగా తాను 22 సార్లు కర్నూలు ప్రాంత సమస్యలపై పార్లమెంటులో ప్రస్తావించిన ఏకైక వ్యక్తిని తానేనని గుర్తు చేశారు. పేరుకు మాత్రమే మేం ప్రజా ప్రతినిధులం. కానీ బడుగు బలహీన వర్గాలకు ఎలాంటి అధికారాలు ఉండవు. అధికారం అంతా వాళ్ళ చేతుల్లోనే ఉంటుందని ఎంపీ సంజీవ్ కుమార్ వ్యాఖ్యానించారు. నాటి ఎన్టీఆర్ నుంచి నేటి చంద్రబాబు వరకు అభివృద్ధి, సంక్షేమం అంటేనే తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు. చేనేతలు ఆర్థికంగా, రాజకీయంగా బలపరిచేందుకు చంద్రబాబునాయుడు ఎన్నో ఆలోచనలు చేస్తున్నారని తెలిపారు. అనంతరం టిడిపిఅభ్యర్థి బీవీ జయనాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. చేనేతల అభివృద్ధికి పద్మశ్రీ మాచాని సోమప్ప ఆ తర్వాత నా తండ్రి మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి అడుగులు ముందుకు వేశారని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత వారి అభ్యున్నతికి కృషి చేశానన్నారు. ఇక్కడ గెలిచిన పాలకులు చేనేతలను అసలు పట్టించుకోలేదన్నారు. ఎమ్మిగనూరులో వైసీపీ నాయకులు డబ్బుతో రాజకీయం చేస్తున్నారని వారితో జాగ్రత్త ఉండాలన్నారు. మోహన్ రెడ్డి పేదలకు వేల సంఖ్యలో ఇంటి స్థలాల పట్టాలు ఇచ్చారని గుర్తు చేశారు. ఆ స్థలాల్లో పాతిన బండలను వైసీపీ ప్రభుత్వం బుల్డోజర్ తో పగలగొట్టడం జరిగిందని గుర్తు చేశారు. అప్పుడు ఎక్కడికి వెళ్లారు బీసీ నాయకులు అని ప్రశ్నించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఎమ్మిగనూరుకు వచ్చిన ఆపిరల్ పార్కును కడపకు తరలించారని, తాను ఎమ్మెల్యే అయిన తర్వాత టెక్స్ టైల్ పార్క్ కోసం స్థలాన్ని కేటాయించానని, ఆ స్థలంలో వైసిపి నాయకులు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారని మండిపడ్డారు. టెక్స్ టైల్ పార్కు వస్తే చేనేత కార్మికులకు ముడి సరుకులు సులభంగా దొరుకుతాయని తద్వారా చేతినిండా పని ఉంటుందన్నారు. కొన్ని వేల మంది ఉద్యోగాలు కూడా వస్తాయన్నారు. ఎమ్మిగనూరులో నేతన్న కార్మికులు వేల సంఖ్యలో ఉంటే నేతన్న నేస్తం కేవలం 1400 మాత్రమే ఇచ్చారన్నారు. వైసీపీ ఓట్ల కోసం చేనేతలను వాడుకుంటున్నారని తెలిపారు. టీడీపీ అధికారంలోకి రాగానే 50 ఏళ్లకే 4 వేలు పెన్షన్ అందిస్తామన్నారు. మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణంతో పాటు ఇతర పథకాలు అందిస్తామన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు టీడీపీ నాయకులు, చేనేత నాయకులు పాల్గొన్నారు.

# నేడు 'అన్ స్టాపబుల్' నందమూరి బాలకృష్ణ రాక

**ఎమ్మిగనూరు, మంత్రాలయంలో బాలయ్య స్వర్ణాంధ్ర సాకార యాత్ర**

**నందమూరి కుటుంబంతో బీవీ కుటుంబానికి ప్రత్యేకమైన అనుబంధం**

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించుకునేందుకు 'గాడ్ అఫ్ మాసెస్'గా ముద్దుగా అభిమానుల చేత పిలవబడుతున్న హిందూపురం ఎమ్మెల్యే, నటసింహ నందమూరి బాలకృష్ణ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగానే స్వర్ణాంధ్ర సాకారయాత్ర పేరుతో అశేష ప్రజానీకం మధ్య బాలయ్య ఇప్పటికే రాయలసీమలోని కొన్ని జిల్లాలను విజయవంతంగా చుట్టేశారు. అయితే అదే రెట్టించిన ఉత్సాహంతో బాలకృష్ణ మంగళవారం ఎమ్మిగనూరు, మంత్రాలయంలలో పర్యటించనుండటంతో ఇక్కడి టిడిపి కార్యకర్తలు, అభిమానుల ఆనందానికి హద్దే లేకుండా పోయింది. కాగా ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డికి నందమూరి కుటుంబంతో ఒక ప్రత్యేకమైన అనుబంధం ఉంది. నాడు టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ తో తన తండ్రి దివంగత మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డికి అత్యంత సాన్నిహిత్యం కొనసాగింది. నేడు ఎన్టీఆర్ వారసుడు నందమూరి బాలకృష్ణతోనూ అదే అనుబంధం బీవీ మోహన్ రెడ్డి తనయుడు బీవీ జయనాగేశ్వరరెడ్డికి కొనసాగుతోంది. అంతేకాదు నందమూరి వారసుడు బాలయ్యతో కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డికి కూడా మంచి రిలేషన్ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో రెండు నియోజకవర్గాలలోని ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున 'జై బాలయ్య' అనే నినాదాల మోత మోగించడానికి సంసిద్ధులయినట్లు తెలుస్తోంది. మహా నాయకుడు అన్న ఎన్టీఆర్ తనయుడు నందమూరి బాలకృష్ణ పర్యటనను దిగ్విజయం చేయాలని పాలకుర్తి తిక్కారెడ్డి, ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డి, మంత్రాలయం ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థి రాఘవేంద్రరెడ్డిలు సోమవారం టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల ప్రజలు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సక్సెస్ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.



నందమూరి బాలక్రిష్ణ

# రాష్ట్ర భవిత ,భవిష్యత్తు కోసం ఓటు వేద్దాం

(మొదటిపేజి తరువాయి..)

విధానాలతో రాష్ట్రం సర్వనాశనమైందన్నారు. తెలుగు దేశ ప్రభుత్వ హయంలో రాష్ట్రం అభివృద్ధి చెందితే జగన్ పాలనలో విధ్వంసం జరిగిందని విమర్శించారు. జగన్ దేశంలో అభివృద్ధి అంటే దోచుకోవడమేనని అన్నారు. దళితులను చంపి డోర్ డెలివరీ చేస్తూ చావులతో జగన్ కడుపు నింపుకుంటున్నాడని ఆరోపించాడు. సీఎం జగన్ కంత్రి పాలన చేస్తున్నాడని ఘాటుగా విమర్శించారు. రైతులను అప్పుల్లో ముంచాడని పోలవరం నాశనం చేశాడని ప్రశ్నిస్తే వేధింపులు గురి చేస్తున్నాడనిఅన్నారు. ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని జగన్ జలగల పిలిచేస్తున్నాడని విమర్శించారు. సీఎం జగన్ కాదని జలగని ఏద్దేవా చేసారు.తాను ఒంటరినని జగన్ చెబుతాడని సొంత చెల్లిని మోసం చేసి తరిమేశాడని బాబాయ్‌ని చంపిన వారిని కాపాడుతున్నాడని అన్నారు. జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను నిలువునా మోసం చేశాడని విమర్శించారు. ఆయన అన్నిటికీ సమాధానం చెప్పాలని నిలదీశారు. టిడిపి ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాలు అభివృద్ధి చెందాయని అన్నారు. రాయలసీమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణం అన్ని కూడా టిడిపి ప్రభుత్వంలో జరిగినవేనని గుర్తు చేశారు. కల్తీ మద్యంతో ఎంతోమంది ఆడపిల్లల తాళిబొట్లు పెంచిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. జగన్ ఇక ఆటలు ఇక సాగవని హెచ్చరించారు. ఎన్నికల యుద్ధం మొదలైందని సునామీ రాబోతుందని సమర సింహ నినాదంతో జగన్ ప్రభుత్వాన్ని కూలు ద్దామని పిలుపునిచ్చారు.





జగన్ గుండెలు అదిరేలా ఓటు వేయాలని ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని కోరారు. రాష్ట్రంలో సైకో పోవాలి ప్రజాస్వామ్య ప్రభుత్వం రావాలని అందుకు కూటమిని గెలిపించాలని కోరారు.రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమంపేరుతో లక్షల కోట్లు అప్పు చేసిందని ఆ డబ్బు ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. ప్రభుత్వం చేసే అప్పును ప్రజలే చెల్లించాలని మళ్లీ వైసిపి ప్రభుత్వం వస్తే మళ్లీ పన్నులు బాదుడే బాదుడే ఉంటుందన్నారు.రాష్ట్రంలో అరాచక ప్రభు త్వానికి గద్దె దింపేందుకు కూటమిని ఏర్పాటు చేశామని అన్నారు. చంద్రబాబు విజినరీ నాయకుడని ఆయనకు తోడుగా పవర్ స్టార్ కలిసాడని రాష్ట్ర అభివృద్ధికి నిధుల కోసం కేంద్ర ప్రభుత్వ అవసరం ఉంటుందని అందుకే కూటమిని అన్నారు. కర్నూలు జిల్లాలో జరిగిన అభివృద్ధి అంత టిడిపి హయాంలోనిదేననీ ఇక్కడ వైసిపి ఏం అభివృద్ధి చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధి చేస్తా అన్నాడు గాని ఏం పీకాడని నిలదీశారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేసి పూజల పేరుతో ముంచాడని ఆరోపించారు.కూటమి గెలిపిస్తే రాష్ట్రంలో అన్ని వర్గాలకు న్యాయం ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లకు అబద్ధం చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న యువకుడు విద్యావంతుడు టీజీ భరత్ ను, ఎంపీ అభ్యర్థిగా బస్తిపాడు నాగరాజులను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

**బిజెపి నాయకులు సూర్య ప్రకాష్, స్వర్ణాంధ్ర సాకార యాత్ర సాగిందిలా :** స్వర్ణాంధ్ర సాకార యాత్ర కర్నూల్ నగరంలో శేష టిడిపి నాయకులు కార్యకర్తలు, బాలకృష్ణ అభిమానులు తరలిరాగా యాత్ర హుషారుగా సాగింది. సాయంకాలం 8 గంటలకు పూలబజార్ చిన్న అమ్మవారి శాల వద్దకు యాత్ర చేరుకోగా స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నందమూరి బాలకృష్ణ, టిడిపి అసెంబ్లీ అభ్యర్థి టీజీ భరత్, ఎంపీ అభ్యర్థి నాగరాజు స్థానిక టిడిపి నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాత్ర అక్కడ నుండి ప్రారంభమై చౌక్, గడియారం ఆసుపత్రి, పెద్ద మార్కెట్ మీదుగా కొండారెడ్డిబురుజు వద్దకు చేరుకుంది. అనంతరం అక్కడ వేలాదిమందితో బహిరంగ సభలో ప్రసంగించారు.

# ఏ దాడుల సంస్కృతిని టిడిపి ప్రోత్సహించదు..

**ముఖ్యమంత్రి పై దాడి జరిగితే పోలీసుల నిఘా ఏమైంది..**




సమావేశంలో మాట్లాడుతున్న భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ దాడుల సంస్కృతిని ప్రోత్సహించదని వైసిపి నాయకులు ముఖ్యమంత్రిపై దాడి జరిగిన ఘటనలో వైసిపి నాయకులు టిడిపి పై నిందలు వేయడం మానుకోవాలని మాజీ మంత్రి, ఆళ్లగడ్డ టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ హితవు పలికారు. సోమవారం ఆమె తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ 2019 ఎన్నికలకు ఇప్పుడు జరిగే ఎన్నికలకు ప్రజల ఆలోచన విధానంలో పెద్ద స్థాయిలో మార్పు వచ్చిందన్నారు. రాజకీయాలపై ప్రజలు నిరంతరం చర్చించుకుంటున్నారని ప్రజలు అమాయకులు కారన్నారు. 2019 ఎన్నికలకు ముందు మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డి హత్య సంఘటనపై ఎన్నిసార్లు మాటలు మార్చారో అందరికీ తెలుసన్నారు. ఒకసారి గుండెపోటు అని ఒకసారి కాలుజారి కింద పడిచనిపోయారని మరొకసారి హత్య చేశారని చెప్పడం జరిగిందన్నారు. హత్య యత్నం, దాడి ఘటనలు మంచిది కాదని అందరం ఖండిస్తున్నామని ఆమె అన్నారు. గతంలో ఎన్నికలు జరిగిన సమయంలో కాని మరల ముఖ్యమంత్రి వైయస్ జగన్ పై దాడి జరగడం విడ్డూరంగా ఉందన్నారు. ఇలాంటి ఘటనలు తెలుగుదేశం పార్టీ ఖండిస్తున్నప్పటికీ వైసీపీ నాయకులు ఆ దాడి సంఘటనకు టిడిపి వారే బాధ్యులు అని చెప్పడం సరికాదన్నారు. రాయి దాడి జరిగిన ఘటన పది నిమిషాల్లోనే టిడిపి చేయించిందని ప్లేకార్డులు, ఫ్లెక్సీలు తయారుచేసి వైసీపీ వారు ధర్నా చేయడం జరిగిందన్నారు. వైయస్ వివేకనంద రెడ్డి హత్య విషయంలో చంద్రబాబు ప్రేమే ఉందని ఆనాడు అన్నారని ఇప్పుడు మీరే అధికారంలో ఉన్నారని మీ ప్రభుత్వం, మీ డీజీపీ, మీ పోలీసులే ఉన్నారని నిఘా ఏమైందని ఆమె అన్నారు. నేను ముఖ్యమంత్రి వైయస్ జగన్ ను ఎర్రగుంట్ల సభలో కలుస్తానంటేనే పోలీసులు అలర్ట్ అయి నన్ను అడ్డుకున్నారని అలాంటిది ముఖ్యమంత్రి పై దాడి జరుగుతుంటే ఏమి చేస్తున్నారని ఆమె అన్నారు. మీ దినపత్రికలో టిడిపి వారే బాధ్యులు అని రాస్తున్నారని ప్రజలు అది చూసి నవ్వుకుంటున్నారని అఖిలప్రియ అన్నారు. గ్రామాలను రిపీట్ చేయొద్దని ఆమె పలికారు. ప్రజా సమస్యలపై కొవ్వొత్తులు పట్టుకొని నిరసన చెయ్యరు కానీ తమ నాయకుని పై దాడి జరిగిందని కొవ్వొత్తులు పట్టుకుని దీక్షలు చేస్తున్నారని ఆమె విమర్శించారు. వైసిపి నాయకులు మీ స్థాయిని దిగజార్చుకోవద్దని ఆమె హితవు పలిగారు. శాంతిభద్రతలకు, ప్రజలకు ఇబ్బంది కలిగించేచర్యలకు పాల్పడవద్దని ఆమె వైసీపీ నాయకులకు హితవు పలికారు.

# వైఎస్సార్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి

**– వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి**



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి, వైసీపీ నాయకులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలంలోని యం.కృష్ణాపురం, ఒంటివెలగల గ్రామాల్లో వైసీపీ నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డితో పాటు రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మెన్ పిపి నాగిరెడ్డి, సర్పంచు కోటిరెడ్డి, రాజారెడ్డి, ఎంపీపీ ఆర్డర్ సైమాన్, పార్థసారథిరెడ్డి, మోహన్‌రెడ్డిలు ప్రచారంలో పాల్గొన్నారు. వైసీపీ చేసిన అభివృద్ధిని గుర్తు చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ ప్రభుత్వంలో గ్రామాలలో రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాలు, అలాగే వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను పరిష్కరించామని అన్నారు. ఎన్నడూ లేని విధంగా వాలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలను ఇంటి వద్దకే అందిస్తున్నామని అన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ఏ రోజైనా మంచి చేసే కార్యక్రమాలు చేశారా అని ప్రశ్నించారు. జగన్మోహన్‌రెడ్డి సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేయడంతో ఇప్పుడు చంద్రబాబు తాను చేస్తానని చెప్తున్నారని అన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసినా ఏనాడు మంచి పనులు చేయలేదని ఇప్పుడు ఎన్నికలు రావడంతో నోటికొచ్చిన అబద్ధాలు ఆడుతున్నారని అన్నారు. టీడీపీ నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మవద్దని అన్నారు. మరోసారి వైసీపీని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశాం..ఆదరించండి



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న గంగుల సారికారెడ్డి

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** గ్రామాన్ని మరింత అభివృద్ధి చేశాం.. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి ని,నంద్యాల ఎంపి అభ్యర్థి పోచా బ్రహ్మానందారెడ్డిని గెలిపించాలని గంగుల సారికారెడ్డి, కోరారు. సోమవారం మండలంలోని మల్లివేముల గ్రామాలలో గంగుల సారికారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి నియోజకవర్గ ఎమ్మెల్యే,నంద్యాల ఎంపి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.కార్యక్రమంలో మండల పార్టీ కరీంనగర్ కుమార్ రెడ్డి ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు, జడ్పిటిసి లక్ష్మీదేవి, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి చుండూరు వెంకటరమణ, వైఎస్ఆర్సిపి జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి న్యాయవాది సరిత జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గణేష్ రెడ్డి జగదీశ్వర్‌రెడ్డి వెంకట సుబ్బారెడ్డి, సర్పంచ్ ఈదుల సరోజమ్మ మల్లారెడ్డిస్వామిరెడ్డి, బాబుల్ రెడ్డి, జ్యోతీశ్వర రెడ్డి, ఈదుల ప్రతాపరెడ్డి గోవిందయ్య,,వైసీపీ నాయకులు సింగిల్ విండో అధ్యక్షుడు దస్తగిరి, వెంకటసుబ్బారెడ్డి, బొల్లవరపుశ్రీనివాస్ రెడ్డి, రమణారెడ్డి రామిరెడ్డి, పెద్ద రాముడు పిట్టి వెంకటయ్య యోసేపు, ఓబులేసు మదిలేటి ఒలీషా గారి రఫీ తదితరులు పాల్గొన్నారు.

# వైసికి భారీ షాక్..

**టిడిపిలో చేరిన 500 కుటుంబాలు**



టిడిపిలో చేరుతున్న వివిధ గ్రామాలకు చెందిన నాయకులు

**పాములపాడు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో వైసిపికి భారీ షాక్ తగిలింది. వైసిపికి చెందిన సీనియర్‌నాయకులు ఆళ్ళగడ్డ హరి సర్వోత్త మరావు అధ్యక్షతన టిడిపిలో చేరారు. సోమవారం మండల కేంద్రంలో టిడిపి పార్టీలో చేరికల కార్యక్రమాన్ని సర్వోత్తమరావు ఏర్పాటు చేయగా టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్రశివానంద రెడ్డి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్యలు హాజరై 500 కుటుంబాలను పార్టీ కండువాలతో పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పాములపాడుకు చెందిన మన్నెంపుల్లయ్య, పెద్దవెంకటేశ్వర్లు, సినిమా వెంకటేశ్వర్లు,రా ములమ్మ, నబిరసూల్, జిలాల్, కమ్మలపల్లె గ్రామానికి చెందిన ఆదినారాయణ, వెంకటరమణ, తెలుగు శ్రీరాములు, మిట్టకందాల గ్రామానికి చెందిన రఘురామిరెడ్డి, శ్రీను, రంగస్వామి, శేఖర్, నాగేశ్వరావు, లింగాల గ్రామానికి చెందిన సుంకన్న, ఏసన్న, జయన్న, మునిస్వామి, తిమ్మ య్యలతోపాటు 500 కుటుంబాలు చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జ యసూర్య,మాండ్ర శివానంద రెడ్డిలు మాట్లాడుతూ వైసిపి అరాచక పాలనతో ప్రజలు విసుగు చెంది టిడిపిలో చేరుతున్నారని అన్నారు. ఒక్కచాన్స్‌తో అధికారంలోకి వచ్చి అన్ని వర్గాల ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపికి బుద్ధి చెప్పి వైసిపి ఇంటికి సాగనం పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భూమా అఖిలప్రియ సమక్షంలో తెదేపాలో చేరిక



వైసీపీ నుండి టిడిపిలోకి 30 కుటుంబాలు చేరిన దృశ్యం

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి భూమా అఖిలప్రియ సమక్షంలో హరివరం గ్రామానికి చెందిన పలువురు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.సోమవారం భూమా ఉయ్యాలవాడ మండలం హరివరం గ్రామంలోని గుండా నారాయణరెడ్డి, గుండ విజయ భాస్కర్ రెడ్డి, గుండా జయ భరత్ రెడ్డి, గుండ జగదీశ్వర్ రెడ్డి, గుండా నారాయణమ్మ, గుండా భారతి మరియు వారి అనుచర వర్గం 30 కుటుంబాలు వైసిపీనీ వీడి తెదేపాలో చేరారు. వారిని పార్టీ కండువా కప్పి ఉమాకా అఖిలప్రియ తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వాని ంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చే లోకి వస్తే చేపట్టే భవిష్యత్తు గ్యారంటీ సంక్షేమ పథకాలు అభివృద్ధి జరుగుతుందని తెలుగుదేశం పార్టీలోకి చేయడం జరుగుతుందన్నారు.

# పోలింగ్ సిబ్బందికి శిక్షణ

**శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



సిబ్బందికి సూచనలు ఇస్తున్న జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** పోలింగ్ సిబ్బందికి పోలింగ్ రోజున ఎలాంటి సమస్యలు లేకుండా ఉండేందుకే పోలింగ్ సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీనివాసులు అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ సిబ్బందికి శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు శిక్షణా తరగతులను పరిశీలించారు. పలు సూచనలను ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోలింగ్ విధులకు హాజరయ్యే సిబ్బందికి ఈవీఎంల పనితీరు, పోలింగ్ ఎలా నిర్వహించాలి తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఆయా నియోజకవర్గాలలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ నియోజకవర్గం ఎన్నికల అధికారి, ఆర్డిఓ మల్లికార్జున్ రెడ్డి, సహాయ ఎన్నికల అధికారి షేక్ నజీర్ అహ్మద్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖరయ్య, డిప్యూటీ తాసిల్దారులు రాజీవ్ రెడ్డి రవీంద్ర ప్రసాద్, ఆర్ ఐ ప్రసాద్, పలువురు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ఇంటింటి ప్రచారం



టిడిపి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మండలం ఓబులంపల్లి గ్రామంలో సోమవారం గ్రామ టిడిపి నాయకులు గౌరు రామకృష్ణారెడ్డి,ఆధ్వర్యంలోతాలూకా టిడిపి యువ నాయకులు భూమా విఖ్యాత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన ఇంటింటికి తిరుగుతూ బాబు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలను గ్రామ ప్రజలకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అనారోగ్యంతో టీడీపీ నాయకుడు మృతి



**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కర్లకుంట గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు మరియు కె.యి కుటుంబ అనుచరుడు మాజీ వర్క్ ఇన్స్‌పెక్టర్ డి.మునిస్వామి (73) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు.క్రిష్ణగిరి మండలంలో 25 సంవత్సరాల పాటు వర్క్ ఇన్స్‌పెక్టర్‌గా సేవలు అందించిన ఆయన అనంతరం కె.యి కుటుంబానికి విధేయుడుగా ఉంటూ..టీడీపీ పార్టీలో చురుకుగా పని చేశారు.ఆయన మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ జడ్పిటీసీ సభ్యులు కె.యి జయన్న,హుటాహుటీనా కర్లకుంటకు తరలివచ్చి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబాన్ని ఓదార్చారు.కె.యి జయన్న వెంట మండల కన్వీనర్ కటారుకొండ మర్రిశ్రీరాములు, మండల కార్యదర్శి యూ. గురుస్వామి,ఇంకా పటువురు నాయకులు ఉన్నారు.

# బీజేపీ ఇంఛార్జీ మురహరి రెడ్డిని కలిసిన బీవీ



బిజెపి నేత మురహరి రెడ్డితో బీవీ, ఎంపీ సంజీవ్ కుమార్

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు నియోజకవర్గ బిజెపి పార్టీ ఇంచార్జ్ మురహరి రెడ్డి నివాసానికి వెళ్లి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ జయ నాగేశ్వరరెడ్డి, కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమారులు మర్యాదపూర్వకంగా కలిశారు. వారి వెంట టిడిపి నాయకులు ఉన్నారు.

సూర్య

మంగళవారం | 16 ఏప్రిల్ 2024

# 18న నోటిఫికేషన్ విడుదల

## – కర్నూలు జిల్లా కలెక్టర్ జి.సృజన



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఈనెల 18న నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని, అదేరోజు ఉదయం 11.00గంటల నుంచి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జి.సృజన రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ఫార్మ్‌లను ఇవ్వడం జరుగుతుందని, రాజకీయ పార్టీ ప్రతినిధులు వచ్చి ఫలానా అభ్యర్థి కోసం ఫార్మ్ తీసుకొని వెళ్తున్నామని సంతకం చేసి తీసుకవెళ్లాలన్నారు. ఏప్రిల్ 18వతేదీ నుంచి ఉదయం నుంచి 3గంటల వరకు పార్లమెంటు, అసెంబ్లీ స్థానాలకు నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. నామినేషన్లు వేయడానికి వచ్చే వారి వాహనాలను 200మీటర్ల దగ్గరే ఆపి వేయడం జరుగుతుందన్నారు. అభ్యర్థితోపాటు నలుగురు వ్యక్తు లకు మాత్రమే నామినేషన్ వేయడానికి అనుమతి ఉంటుందన్నారు. పబ్లిక్ హాలీడేస్, ఆదివారం రోజున నామినేషన్లు స్వీకరించడం జరగదన్నారు. ఈనెల 12న ఈవీఎం రాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేసి ఈవీఎంలను అన్ని నియోజకవర్గాలకు పంపడం జరిగిందన్నారు. సోషల్ మీడియా, వాట్సప్ స్టేటస్లు, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్, ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్ టీవీల్లో స్క్రోల్స్, సినిమా హాల్స్, ప్రైవేటు ఎఫ్ఎం రేడియోలు, ఎలక్ట్రానిక్ పత్రికల్లో రాజకీయ ప్రకటనల ప్రసారానికి మొబైల్ నెట్‌వర్క్‌లలో బల్క్ ఎస్ఎంఎస్‌లు, వాయిస్ మెసేజ్‌లకు అభ్యర్థులు స్టేట్ ఎంసీఎంసీ లేదా జిల్లా ఎంసీఎంసీ నుంచి ప్రీ సర్టిఫికేషన్ తప్పనిసరిగా తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్‌లోని సీపీవో కార్యాలయంలో ఎంసీఎంసీ సెల్ ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో మధుసూదన్ రావు, ఆయా పార్టీల నాయకులు మహమ్మద్‌అక్బర్‌హుసేన్, అరుణ్‌కుమార్, సాయిప్రదీప్, కెవి.నారాయణ, ఎల్‌వి.ప్రసాద్, రాజేష్‌బాబు, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ మురళీ పాల్గొన్నారు.

# 399 మంది వాలంటీర్లు రాజీనామా

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లాలో 399 గ్రామ, వార్డు వాలంటీర్లు రాజీనామా చేసినట్లు జడ్పీ సీఈవో నాసరరెడ్డి సోమవారం తెలిపారు. కర్నూలు జిల్లాలో ఈ నెల 12వతేదీన 264మంది గ్రామ వాలంటీర్లు తమ వ్యక్తిగత కారణాల వల్ల రాజీనామాలు చేశారన్నారు. ఈ నెల 15న 135మంది గ్రామ వాలంటీర్లు రాజీనామా చేశారన్నారు. సంబంధిత మండల పరిషత్ అధికారులు ఆ రాజీనామాలను ఆమోదించినట్లు తెలిపారు. సోమవారం కోసిగి–46, కల్లూరు–38, మద్దికెర–3, తుగ్గలి–21, ఆదోని–16, కౌతాళం–11 రాజీనామా చేసినట్లు తెలిపారు.

# ప్రజా సంక్షేమం తెదేపాతోనే సాధ్యం

## డోన్ టిడిపి అభ్యర్థి కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి



**డోన్, మేజర్‌న్యూస్:** ప్రజా సంక్షేమం తెదేపాతోనే సాధ్యమని డోన్ టిడిపి అభ్యర్థి కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. సోమవారం ఉడుములపాడు, తాటిమాను కొత్తూరు, జగదుర్తి గ్రామాలలో డోన్ టిడిపి అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధర్మారం సుబ్బారెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఉడుములపాడు లో నూతన జనసేన కార్యాలయాన్ని కోట్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా కోట్ల మాట్లాడుతూ నియోజకవర్గం లోని గ్రామాలలో మంచినీళ్ల లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతుంటే పట్టించుకోని బుగ్గన పిట్ట కథలతో ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం పొదుపు మహిళల నిధులను స్వాహా చేయడం అన్యాయం అన్నారు. ప్రజాసేవనే పరమావధిగా కోట్ల కుటుంబం డోన్ లో రాజకీయాలు చేసిందని అందుచేతనే ప్రజలు తమకు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే డోన్ ,ప్యాపిలి మండలాలను కరువు మండలాలుగా ప్రకటిస్తామని, డోన్‌ను కర్నూలు జిల్లాలో కలుపుతామని కోట్ల హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తమను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు కోట్ల. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు లక్ష్మసాగరం లక్ష్మిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటనాయుని పల్లె శ్రీనివాసులుయాదవ్, భాస్కర్‌నాయుడు, శేషఫణిగౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టిఈ కేశన్నగౌడ్, జనసేన నాయకులు ఆలా మోహన్‌రెడ్డి, బ్రహ్మం, ఉడుములపాడు సర్పంచ్ ఉప్పరి రాధమ్మ, ఉప్పరి రామాంజనేయులు, మాజీ సర్పంచ్ ఆది నారాయణ, ఉడుములపాడు నాగేంద్ర, శ్రీను, నాగభూషణం, రాంబాబు, జగదుర్తి సర్పంచ్ ఏకాంతరెడ్డి, జగదుర్తి ప్రతాపరెడ్డి, కృష్ణారెడ్డి, రాజేశ్వరరెడ్డి, శేఖర్‌రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, కమలాపురం సర్పంచ్ అర్జున్‌రెడ్డి, యాప దిన్నె సర్పంచ్ రామిరెడ్డి, అబ్బిరెడ్డిపల్లె గోవిందు, చనుగొండ్ల కాశి, సీసంగుంతల బబ్లు యాదవ్,వలసల బాలుదు, జగదుర్తిమోహన్ పాల్గొన్నారు.

# మహానంది క్షేత్ర ఏడాది ఆదాయం రూ.21.46 కోట్లు



ఈఓ. కాపు చంద్రశేఖర్‌రెడ్డి

**మహానంది, మేజర్‌న్యూస్:** 2023–24 సంవత్సరానికి గాను మహానంది క్షేత్రం వార్షిక ఆదాయం రూ.21,46,20,209లు వచ్చినట్లు ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఏడాదికి ఈ మొత్తం రాగా రూ.19,62,19,646లు ఖర్చు అయినట్లు తెలిపారు. మిగులుగా రూ.1,84,00,563లుగా ఉన్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఆస్తుల ద్వారా వచ్చిన ఆదాయం 2022–2023 సంవత్సరంలో రూ.16,89,62,109లు రాగా 2023–2024 సంవత్సరానికి గాను రూ.17,50,52,247లు వచ్చిందన్నారు. ఈ ఏడాది గణనీయంగా ఆదాయం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల అబ్జర్వర్ల ఏర్పాట్లపై దృష్టి సారించండి

## – నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు



ఎన్నికల అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ శ్రీనివాసులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించేందుకు జిల్లాకు సాధారణ, వ్యయ, పోలీస్ అబ్జర్వర్లు త్వరలో రానున్నారని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఆయన చాంబర్‌లో ఎన్నికల అబ్జర్వర్లు, పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమాలపై లైజన్ అధికారులు, సెక్టోరల్ అధికారులు, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఆళ్ళగడ్డ, నంద్యాల, బనగానపల్లె అసెంబ్లీ నియోజకవర్గాలకు సాధారణ పరిశీలకులుగా దినేష్ కుమార్, శ్రీశైలం, నందికొట్కూరు, పాణ్యం, డోన్ నియోజకవర్గాలకు పంకజ్ కుమార్‌లు రానున్న నేపథ్యంలో ఎన్నికల అబ్జర్వర్ల ఏర్పాట్లపై దృష్టి సారించాలని లైజన్ అధికారులను ఆదేశించారు. అలాగే నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు మాణికంఠన్, ఆళ్ళగడ్డ, బనగానపల్లె, డోన్ అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులుగా కిరణ్, శ్రీశైలం, నందికొట్కూరు, నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులుగా టికారాం మీనా, నంద్యాల జిల్లా పోలీస్ అబ్జర్వర్‌గా హిమాన్షు శంకర్ త్రివేది రాక దృష్ట్యా ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్తగా చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆర్‌అండ్‌బి అతిథి గృహాల్లో అవసరమైన మరమ్మతులు చేపట్టి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. అబ్జర్వర్లకు అవసరమైన నివేదికలను సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి అత్యవసర సేవలందించే 33 విభాగాల వారు తమ ఓటు హక్కును వినియోగించుకొనేందుకు ఫారం–డి 12లో వివరాలు పొందుపరిచి రిటర్నింగ్ అధికారులకు ఈనెల 16వ తేదీ లోగా సమర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో డీఆర్వో పద్మజ, జిల్లా సహకార అధికారి వెంకటసుబ్బయ్య, సీపీఓ వేణుగోపాల్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి బషీరున్నీసా బేగం, భూగర్భ జల ఉపసంచాలకులు రఘురాం, పరిశ్రమల జిల్లా మేనేజర్ శ్రీనివాస యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ శోభయాత్రకు రక్షణ కల్పించండి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఈ నెల 23వతేదీన నిర్వహించే హనుమజ్జయంతి శోభాయాత్రకు రక్షణ కల్పించాలని వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు గోరంట్ల రమణ, జిల్లా కార్యదర్శి మాళిగి భానుప్రకాష్ కోరారు. ఈ మేరకు సోమవారం కర్నూలు డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీకి వినతిపత్రం అందజేశారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా శోభాయాత్ర నిర్వహిస్తున్నామని, అందుకు తగిన పోలీసు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ నాయకులు ఈపూరి నాగరాజు, గోవిందరాజులు, గిరిబాబు, బజరంగ్‌దళ్ రాష్ట్ర కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, విభాగ్ కన్వీనర్ నీలి నరసింహ, వరసిద్ధి వినా యక ప్రఖండ అధ్యక్షుడు చల పతి, ఉపాధ్యక్షుడు బాబురావు, బజరంగ్‌దళ్ కార్యకర్తలు తెలుగు భగీరథ, మండ్ల హరి క్రిష్ణ, గుజరాతి సురేష్, సాయిప్రతీక్, సాయిచరణ్ పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## నందమూరి బాలకృష్ణ రాకతో

# జనసంద్రమైన నందికొట్కూరు

- పసుపుమయమైన నందికొట్కూరు : బాలకృష్ణ
- పసుపుదండు కదులుతుంటే తాడేపల్లి ప్యాలెస్ గుండెల్లో రైళ్లు పరుగెడుతుంటాయి
- ఓ సామాన్యుడు మీ అభ్యర్థిని ఆదరించండి
- రాయలసీమకు నీటి ప్రదాత నందికొట్కూరు



అశేష జనవాహిని మధ్య నందమూరి బాలకృష్ణ ర్యాలీ దృశ్యం

**నందికొట్కూరు, మేజర్‌న్యూస్ :** హిందూపురం శాసనసభ సభ్యుడు నందమూరి బాలకృష్ణ నందికొట్కూరు రాకతో జనసంద్రమైన నందికొట్కూరు. ముందుగా కొత్తబస్టాండు నుండి పటేల్ సెంటర్ వరకు అశేష జనవాహిని మధ్య ర్యాలీ ప్రజల నీరాజనాల మధ్య ముందుకు సాగిన రోడ్ షో. అనంతరం పటేల్ సెంటర్‌లో బహిరంగ సభలోబాలకృష్ణ మాట్లాడుతూ పసుపు దండు కదులుతుంటే తాడేపల్లి ప్యాలెస్ గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఇదే ఉత్సాహంతో తెలుగు దేశం పార్టీని అధికారంలో తేవాల్సిన బాధ్యత మీదే అని అన్నారు. అధికారంలోకి వచ్చిన వారంలోనే సీపీఎస్ రద్దు చేస్తానని 40 వేల మంది ఉద్యోగులను మోసం చేసినందుకు సిద్ధమా దళితుల 23 సంక్షేమ పథకాలు రద్దు చేసి దళిత ద్రోహిగా జగన్‌మోహన్‌రెడ్డి పేరొందారని అన్నారు. బాబాయిని చంపిన వారిని రక్షిస్తూ చెల్లెలుని మోసం చేసిన జగన్‌మోహన్‌రెడ్డి ఇంటికి పంపేందుకు మీరు సిద్ధమా అని ఉద్ఘాటించారు. రామ రాజ్యమా, రాక్షస రాజ్యమా ఏది కావాలో మీరే తేల్చుకోండని, రామ రాజ్యం కావాలంటే టీడీపీ పార్టీని గెలిపించుకొని చంద్రబాబు ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం జాబ్‌క్యాలెండరు అని యువతను మోసం చేసిన ఘనుడు మన ముఖ్యమంత్రి అని విమర్శించారు. రాయలసీమకు నీటి ప్రదాత నందికొట్కూరు అని కొనియాడారు. సిద్ధం అంటున్న జగన్ పై మనం యుద్ధం ప్రకటించాల్సి వచ్చిందని అన్నారు. నందికొట్కూరు నియోజకవర్గంలో మాండ్రశివానందరెడ్డి నాయకత్వం ఓ సామాన్య కార్యకర్త గిత్త జయసూర్యను టీడీపీ అభ్యర్థి ప్రకటించింది. ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్రశివానందరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య టీడీపీ నాయకులు, బాలకృష్ణ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.